# న్యూస్ ఇండియా

తెలుగు జాతీయ దినపత్రిక

www.newsindiatelugu.com



**రిపోర్టర్లు కావలెను**

ఐదేళ్లుగా తెలుగు పత్రికారంగంలో సంచలన వార్తలతో దూసుకెళ్తున్న న్యూస్ ఇండియా తెలుగు దినపత్రికకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను. ఎలాంటి యాడ్స్ టార్గెట్ లేవు.

ఫోన్ నెం. 630300 6954



హైదరాబాద్ | సంపుటి : 4 సంచిక : 69 | 10-4-2025 గురువారం | పేజీలు : 10 వెల : రూ. 3

Published From Hyderabad, Circulated by Rangareddy, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## యావత్ తెలంగాణ ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోంది

- ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు తెలిసిందన్న హరీశ్
- తెలంగాణను కేసీఆర్ నిలబెడితే, రేవంత్ పడగొట్టారని విమర్శలు



ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతో త్సవ సభకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యావత్ తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోందని అన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు తెలిసిందని స్పష్టం చేశారు. ఆనాడు ఎల్ఆర్ఎస్ ఉచితం అని చెప్పారు... ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారు అని హరీశ్ రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పనితీరు గురించి చెప్పాలంటే మాటలకు ఎక్కువ, చేతలకు తక్కువ అని విమర్శించారు. రైతు బంధు, రుణమాఫీపై ముఖ్యమంత్రి చెప్పేవన్నీ

వివరాలు 2లో..



# దేశానికే తెలంగాణ ఆదర్శం

**కులగణనకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ కితాబు**

## మా సీఎం అక్కడ 42% రిజర్వేషన్లు ఇస్తున్నారు

- అణగారిన వర్గాలకోసమే మా పోరాటం:రాహుల్ గాంధీ
- కులగణన అంటే మోదీ ఎందుకు భయం
- తెలంగాణలో 90 శాతం అణగారివర్గాలే
- కులగణనకు కట్టుబడి ఉన్నాం
- ఎవరు ఎంతున్నారో తేలాల్సిందే
- కులగణనకు మోదీ, ఆర్ ఎస్ ఎస్ వ్యతిరేకం
- 99శాతం అణగారిన వర్గాల్లో CEOలు, వ్యాపారులు ఒక్కరూ లేరు
- తెలంగాణలో కులగణన తేల్చాం
- తెలంగాణలో కులగణన ప్రజల పరిస్తితిని అంచనా వేసింది
- చిన్న చిన్న పనులతోనే 90 శాతం ప్రజలు బతుతుకున్నారు
- కులగణనతోనే ప్రజలకు ప్రభుత్వ సాయం
- తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నారు

వివరాలు 2లో..

## మతాల మధ్య చిచ్చుపెట్టి.. దేశాన్ని విభజించడమే మోదీ సిద్ధాంతం

- రాహుల్ అంటే మోదీకి భయం..అందుకే లోక్ సభలో మైక్ ఇవ్వలే:సీఎం రేవంత్‌రెడ్డి
- గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకిస్తూ మోదీ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారు



## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త... గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు గ్రీన్ సిగ్నల్

- హైదరాబాద్, అమరావతి మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే
- తాజాగా రోడ్డు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్
- ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం

వివరాలు 2లో..



## ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట.. తెలంగాణకే కేటాయింపు

- విభజన సమయంలో ఏపీకి కేటాయించిన డీవోపీటీ
- క్యాట్‌ను ఆశ్రయించి పదేళ్లు తెలంగాణలో విధులు నిర్వర్తించిన రొనాల్డ్ రాస్
- మరోసారి క్యాట్‌ను ఆశ్రయించడంతో రొనాల్డ్ రాస్‌కు అనుకూలంగా తీర్పు

వివరాలు 2లో..




## రేవంత్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం

- ఇచ్చిన హామీలు అమలు చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శ
- చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం మోదీని గాడ్సేతో పోల్చారని వ్యాఖ్య
- తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి గాడ్సేతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రేవంత్ రెడ్డి తన ఎన్నికల

వివరాలు 2లో..

# ముదురుతున్న మంచు కుటుంబ వివాదం

- జల్‌పల్లిలోని నివాసంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన మనోజ్
- గేట్లు తెరవకుండా విష్ణు అనుచరులు అడ్డుకోవడంతో ధర్నా



మంచు కుటుంబ వివాదం మళ్లీ ముదురుతోంది. హైదరాబాద్ శివారు జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం లోపలికి ఆయన రెండో కుమారుడు మనోజ్ వెళ్లేందుకు ప్రయత్నించగా.. పెద్ద కుమారుడు విష్ణు అనుచరులు అడ్డుకోవడం హైడ్రామాకు దారి తీసింది. కొద్దిసేపు ధర్నా చేసిన మనోజ్.. తర్వాత వెళ్లిపోయారు. బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో మనోజ్ జల్‌పల్లిలోని నివాసానికి వచ్చారు. అప్పటికే విష్ణు అనుచరులు గేటుకు ఇనుప గొలుసులు కట్టి మూసేశారు. లోపలికి అనుమతించాలని, తన వస్తువులు, కుక్కపిల్లల్ని తీసుకెళ్తానని మనోజ్ చెప్పినా గేట్లు తెరవలేదు. ఇంట్లో

వివరాలు 2లో..

## జే బ్రాండ్లతో లివర్, కిడ్నీ సమస్యలతో వేల మంది ప్రాణాలు కోల్పోయారు



- జగన్ లిక్కర్ వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారన్న రవీంద్ర
- డిస్టిలరీలు, మద్యం షాపులను హస్తగతం చేసుకున్నారని మండిపాటు
- నూతన ఎక్సైజ్ పాలసీకి తాము శ్రీకారం చుట్టామని వెల్లడి

వివరాలు 2లో..

## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

- ఇంధన ధరల పెంపు ప్రజల జీవితాన్ని అతలాకుతలం చేసిందని విమర్శ
- పాక్ సహా వివిధ దేశాల కంటే పెట్రోల్ ధరలు మన దేశంలోనే ఎక్కువగా ఉన్నాయన్న కేటీఆర్
- అధిక ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని విమర్శ



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసం హరిం చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనాన్ని

వివరాలు 2లో..

## టీడీపీ పగ్గాలు లోకేశ్ కి అప్పగించాలి

- మరోసారి వర్మ వ్యాఖ్యల కలకలం
- కాకినాడ జిల్లా టీడీపీ ఆఫీసులో ప్రజాదర్బార్
- లోకేశ్ యువగళం పాదయాత్ర పార్టీ విజయానికి దోహదం చేసిందని వెల్లడి

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని ఇటీవల వ్యాఖ్యానించి కలకలం రేపిన వర్మ... తాజాగా లోకేశ్ కు టీడీపీ పగ్గాలు అప్పగించాలని అన్నారు. కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఆయన మాట్లాడుతూ... పార్టీకి లోకేశ్ నాయకత్వం ఎంతో అవసరమని, లోకేశ్ తెలుగుదేశం పార్టీ

వివరాలు 2లో..




## బ్యాలెట్ బెస్ట్.. ఈవీఎంల విధానమే మోస పూరితం



ప్రపంచంలోని అన్ని దేశాలు ఈవీఎం లను వదిలేసి బ్యాలెట్ వైపు వెళ్తున్నాయని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఇవాళ అహ్మదాబాద్ లో జరిగిన న్యాయ్ పథ్ కార్యక్ర్‌మంలో ఆయన మాట్లాడారు. ఈవీఎంల ద్వారా

వివరాలు 2లో..

## మాజీ మంత్రి కాకాణికి హైకోర్టులో షాక్

- క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసు
- కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు
- క్వాష్ పిటిషన్ పై విచారణ 2 వారాలకు వాయిదా

వివరాలు 2లో..



# తెలంగాణ కులగణన దేశానికి రోల్ మోడల్

అణగారిన వర్గాలకోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తున్నారు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా కులగణనకు కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో కులగణన చేపట్టాం.. తెలంగాణ కులగణన దేశానికి రోల్ మోడల్ అన్నారు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా కులగణను చేపట్టాలని పార్లమెంట్ లో ప్రధాని మోదీ సమక్షంలో లేవనెత్తాం..కులగణనకు మోదీ, ఆర్ ఎస్ ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణన అంటే మోదీకి ఎందుకు అంత భయం అని రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో ఎవరు ఎంత శాతం ఉన్నారో తెలితేగానీ అణగారిన వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని రాహుల్ గాంధీ అన్నారు.

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టింది. కులగణన తెలంగాణ ప్రజల పరిస్థితిని అంచనా వేసింది. చిన్న చిన్న పనులతోనే 90 శాతం మంది ప్రజలు బతుకుతున్నారు. 99శాతం అణగారిన వర్గాల్లో ఒక్కరూ కూడా %జజుూ%లు, వ్యాపారులు లేరని అన్నారు. కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కులగణనతో ప్రజలకు ప్రభుత్వ సాయం అందుతుందన్నారు రాహుల్ గాంధీ.

ప్రధాని మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ప్రతీ వ్యవస్థపై మోదీ టీం దాడి చేస్తోందన్నారు. మోదీ 24 గంటలు దళితులు, ఆదివాసీలు, ఓబీసీల గురించి మాట్లాడుతారు.. కానీ చేసిందేమీ లేదన్నారు. అదానీ , అంబానీ కంపెనీల్లో పెద్ద పోస్టుల్లో ఒక్క దళితుడైనా ఉన్నాడా అని ప్రశ్నించారు. దేశంలో ప్రముఖ కంపెనీలన్నీ అదానీవే.. మోదీ మిత్రులకే దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు.

ట్రంప్ తన స్నేహితుడు అని చెప్పుకుంటున్న మోదీకి.. టారీఫ్ లతో భారత్ పై దాడి చేస్తున్నా చూస్తూ కూర్చున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. 26 శాతం సుంకాలు విధించినా మోదీ ఎందుకు సైలెంట్ గా ఉన్నారని ప్రశ్నించారు. ట్రంప్ సుంకాలతో దేశ ఆర్థిక వ్యవస్థ తీరని నష్టంఅన్నారు రాహుల్ గాంధీ. ఇక మోదీ నేతృత్వంలోని బీజేపీ ఎలా గెలిచిందో మహారాష్ట్ర ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు రాహుల్ గాంధీ. మహారాష్ట్ర ఓటర్ లిస్ట్ ఇవ్వమని ఈసీని కోరితే ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ ఖూని చేసిందన్నారు.

# మతాల మధ్య చిచ్చుపెట్టి.. దేశాన్ని విభజించడమే మోదీ సిద్ధాంతం

ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన టైమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతడనే లోక్ సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్పా.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా

రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ గాడ్సే సిద్దాంతా లను సాగిస్తున్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో మోదీ పాలన వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. మోదీపాలన పూర్తిగా విఫలమయ్యారు. అందుకు మణిపూర్ సంక్షోభమే నిదర్శనమన్నారు. మోదీకి అధికారం కట్టబెడితే

రైతులను మోసం చేశారని విమర్శించారు. మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతులను వంచించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర నిర్వహించారు. యాత్రలో సందర్భంగా మహిళలు, యువత, రైతులకు అనేక హామీలు ఇచ్చారు. హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారు. రాహుల్ గాంధీ బాటలో తెలంగాణ ప్రభుత్వం సాగుతోందన్నారు. అందులో భాగంగా రైతులకు కిచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిందన్నారు.

# బ్యాలెట్ బెస్ట్.. ఈవీఎంల విధానమే మోస పూరితం

- మొదటి పేజి తరువాయి

ఎన్నికలంటేనే మోస పూరితమని అన్నా రు. అన్ని దేశాలూ ఈవీఎంలను వీడుతుంటే మనం మాత్రం వాడుతున్నామని అన్నారు. బ్యాలెట్ కావాలని యువత ఉద్యమించేందుకు సిద్ధమవుతోందని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తోందని ఆరోపించారు. మొన్న జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో మోసం ద్వారా ఎన్డీఏ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అధికార పార్టీకి మేలు చేకూర్చేలా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శించారు. "మహారాష్ట్రలో ఏం జరిగింది. మేము ఈ అంశాన్ని ప్రతిచోటా లేవనెత్తాం. రాహుల్ గాంధీ ఈ అంశాన్ని బలంగా లేవనెత్తారు. వారు ఎలాంటి ఓటర్ల జాబితాను తయారు చేశారు. మహారాష్ట్ర ఎన్నికలు ఒక మోసం. హర్యానాలో కూడా అదే జరిగింది" అని అన్నారు. బీజేపీ 90% సీట్లు గెలుచుకుందని, ఇంతకు ముందు ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. పదకొండేండ్లుగా అధికార పార్టీ మోసానికి పాల్పడుతోందని, రాజ్యాంగ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని అంతమొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, తన అనుకూల పెట్టుబడి దారుల కోసమే మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. కొంతమంది ఆశ్రిత పెట్టుబడిదారులకు వనరులను అప్పగించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు.

ఈ ధోరణి ఇలాగే కొనసాగితే మోదీ ప్రభుత్వం దేశాన్ని అమ్మేసి వెళ్లిపోతుందని ఆరోపించారు. మత తత్వాన్ని రెచ్చగొట్టేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఐదు వందల ఏండ్ల క్రితం జరిగిన ఘటనలను లేవనెత్తుతున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్పై ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం,

ఎల్పిజి సిలిండర్ ధరను పెంచడాన్ని ఖర్గే తప్పుపట్టారు. అంతకుముందు, ఫిబ్రవరి 2023 రాయ్‌పూర్ సమావేశాల తర్వాత మరణించిన కాంగ్రెస్ సభ్యులకు నివాళులు అర్పిస్తూ కాంగ్రెస్ సంతాప తీర్మానాన్ని ఆమోదించింది.

గత ఏడాది డిసెంబర్‌లో మరణించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్టీ ఘనంగా నివాళులర్పించింది. సమావేశంలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ తదితరులు హాజరయ్యారు.

# ముదురుతున్న మంచు కుటుంబ వివాదం

- మొదటి పేజి తరువాయి

మోహన్‌బాబు, విష్ణు లేరని..వారు చెబితేనే గేట్లు తెరుస్తామంటూ బదులిచ్చారు. ఆగ్రహం వ్యక్తం చేసిన మనోజ్.. గేటు ముందు ఎండలో గంటసేపు భైఠాయించారు. తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విష్ణుపై విమర్శలు చేశారు.

**భైరవం పోటీతో కన్నప్ప వాయిదా: మనోజ్**

విష్ణు రోజురోజుకూ దిగజారుతున్నారని, తనపై కోపం ఎలా తీర్చుకోవాలో తెలియక ఏవేవో చేస్తున్నారని మనోజ్ ఆరోపించారు. "నాకు ఆస్తులేవీ వద్దని, విష్ణుకు ఏం కావాలో తీసుకోవాలని మా అమ్మకు స్పష్టంగా చెప్పాను. కన్నప్ప సినిమాకు పోటీగా నేను నటించిన భైరవం విడుదల చేద్దామనుకున్నాం. విష్ణు వెంటనే కన్నప్ప విడుదల వాయిదా వేశారు. నా వస్తువులను, మూడు కుక్కపిల్లల్ని తీసుకెళ్లడానికి ఇంటికి వెళ్తే లోనికి రానివ్వలేదు. లోపల 25 మంది రౌడీషీటర్లు తప్ప ఇంకెవరూ లేరు. నా ఇంట్లోకి నేను వెళ్లడానికి ఆర్డరు కావాలంటున్నారు.

జల్‌పల్లి నివాసంలో మేమిద్దరం ఉండొచ్చని హైకోర్టు ఆదేశాలిచ్చింది. నేను ఇంట్లో నుంచి బయటకు వెళ్లగానే అంతా ధ్వంసం చేశారు. రాచకొండ కమిషనర్ బైండోవర్‌ను విష్ణు ఉల్లంఘించారు. నాపై జరుగుతున్న దౌర్జన్యాలపై ఫిర్యాదు చేసినా.. పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ పట్టించుకోవట్లేదు" అని మనోజ్ పేర్కొన్నారు.

# పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

దుర్భరం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలోనే పెట్రోల్ ధరలు అధికంగా ఉండటం శోచనీయమని అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కేటీఆర్ లేఖ రాశారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను తగ్గించకపోవడం విమర్శలకు తావిస్తోందని అన్నారు. కేంద్రం విధిస్తోన్న సెస్సుల కారణంగా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మినిమం గవర్నమెంట్, మ్యాగ్జిమమ్ గవర్నెన్స్' అనేది కేవలం నినాదంగా మిగిలిపోయిందని, 'మ్యాగ్జిమమ్ ట్యాక్సేషన్, మినిమమ్ రిలీఫ్' అన్న చందంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు.పెట్రోల్ ధరలను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు.

పన్నుల రూపంలో రాష్ట్రాలకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. దేశ ఆర్థికాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అరకొర నిధులతో నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అధిక ఆదాయం సమకూరుస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు.

## యావత్ తెలంగాణ ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోంది

- మొదటి పేజి తరువాయి

అబద్ధాలేనని ధ్వజమెత్తారు. కేసీఆర్ తెలంగాణను నిలబడితే, రేవంత్ రెడ్డి పడగొట్టారని హరీశ్ రావు పేర్కొన్నారు. జీఎస్టీ వాటా తగ్గిందంటే అందుకు కారణం రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది... రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం... ఆగం ఆగం అని విమర్శించారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త... గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజి తరువాయి

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు శుభావార్త చెప్పింది. ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్, అమరావతి మధ్య దీన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా తాజాగా రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్‌లు సిద్ధం చేసి పనులు ప్రారంభించనుంది. అటు, త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఆర్ఆర్‌కు ఉత్తరభాగం నుంచి హైవే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

## ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట.. తెలంగాణకే కేటాయింపు

సీనియర్ ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆయన తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. విభజన సమయంలో రొనాల్డ్ రాస్‌ను డీవోపీటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించింది. క్యాట్‌ను ఆశ్రయించి దాదాపు పదేళ్ల పాటు తెలంగాణలోనే విధులు నిర్వర్తించారు. అయితే, గత ఏడాది డీవోపీటీ తిరిగి కొంతమంది ఐఏఎస్‌లను ఏపీకి కేటాయించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు రొనాల్డ్ రాస్ గత ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేశారు.అయితే, తనను తెలంగాణలోనే కొనసాగించాలంటూ ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన క్యాట్ తెలంగాణలో కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేసింది.క్యాట్‌లో ఏఐఎస్ అధికారి శివశంకర్ కంటెంప్ట్ పిటిషన్

క్యాట్ ఆదేశాలను డీవోపీటీ అమలు చేయడం లేదంటూ ఐఏఎస్ అధికారి శివశంకర్ క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలని, నాలుగు వారాల్లో ఉత్తర్వులు జారీ చేయాలని డీవోపీటీని క్యాట్ ఆదేశించింది. డీవోపీటీ ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. డీవోపీటీ గడువు కోరడంతో నాలుగు వారాల్లో ఉత్తర్వులు ఇవ్వాలని మరోసారి క్యాట్ ఆదేశించింది.

## మాజీ మంత్రి కాకాణికి హైకోర్టులో షాక్

- మొదటి పేజి తరువాయి

:క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ముందస్తు బెయిల్ ను నిరాకరించింది. పోలీసుల అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ఆయన దాఖలు చేసిన మరో పిటిషన్ (క్వాష్ పిటిషన్)పై విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

## టీడీపీ పగ్గాలు లోకేశ్ కి అప్పగించాలి

- మొదటి పేజి తరువాయి

రథసారథిగా నియమించాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. లోకేశ్ యువగళం పాదయాత్రతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారని, అది పార్టీ విజయానికి దోహదం చేసిందని వర్మ అన్నారు. అంతేకాకుండా పార్టీ భవిష్యత్తు కోసం 2047 ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లోకేశ్ నాయకత్వానికి కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

మంత్రి నారా లోకేశ్ చాలాకాలంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా, పల్లా శ్రీనివాసరావు ఏపీ టీడీపీ చీఫ్ గా ఉన్నారు.

## జే బ్రాండ్లతో లివర్, కిడ్నీ సమస్యలతో వేల మంది ప్రాణాలు కోల్పోయారు

ఎక్సైజ్ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్... లిక్కర్ వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారని చెప్పారు. కొత్త ఎక్సైజ్ పాలసీ పేరుతో వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని దుయ్యబట్టారు. తిరుపతిలో పద్మావతి యూనివర్సిటీలో నిర్వహించిన ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

డిస్టిలరీల దగ్గర నుంచి మద్యం షాపుల వరకు మొత్తం హస్తగతం చేసుకున్నారని రవీంద్ర మండిపడ్డారు. జే బ్రాండ్ మద్యంతో లివర్, కిడ్నీ సమస్యలతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీకి శ్రీకారం చుట్టిందని చెప్పారు. డ్రా నిర్వహించి అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాలను కేటాయించామని తెలిపారు. గంజాయి నిర్మూలనకు ఈగిల్ టీమ్ లను ఏర్పాటు చేశామని చెప్పారు.

## రేవంత్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

హామీలను నెరవేర్చలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శించారు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఆయన మోదీని గాడ్సేతో పోల్చారని అన్నారు. తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని మరల్చడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడం కోసం ఆయన స్థాయికి మించి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

బీజేపీని అడ్డుకోవడం నెహ్రూ-ఇందిరా-రాజీవ్-సోనియా-రాహుల్ గాంధీ కుటుంబానికే సాధ్యం కాలేదని, ఇక గాంధీ కుటుంబం మోచేతి నీళ్లు తాగే రేవంత్ వల్ల ఏమవుతుందని ఎద్దేవా చేశారు.

## ఈదురుగాలి వానకి తొలిగిపోయిన ఇంటి పై కప్పు

- కన్నీరు పెట్టుకున్న పేద కుటుంబ సభ్యులు



**న్యూస్ ఇండియా :చెన్నారావుపేట** :చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో కురిసిన అకాల వర్షం ఈదురు గాలులకు ఇంటిపై రేకులు గాలికి లేచిపోయాయి. పేద కుటుంబానికి చెందిన షేక్ దస్తగిరి జెసిబి డ్రైవర్ గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తన తల్లి భార్య ఇద్దరు పిల్లలతో రేకుల ఇల్లు నిర్మించుకొని ఉంటున్నాడు. మంగళవారం రాత్రి కురిసిన వర్షం వారి ఇంటి పైకప్పు రేకులు లేచి పగిలిపోయాయి. దీంతో రాత్రంతా బిక్కుబిక్కుమంటూ భయంతో మరొక ఇంటిలో తలదాచుకున్నారు. వర్షానికి ఇంటిలోనీ వస్తువులు , బియ్యం, ఇతర సామాగ్రి తడిసి ముద్దయ్యాయి. తినడానికి తిండి లేకుండా గాలివాన విధ్వంసం సృష్టించిందని కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు. ప్రభుత్వ అధికారులు తమ దీనస్థితిని గుర్తించి ఆదుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## ఈనెల 22న పోలేరమ్మ తిరునాళ్లు.



**న్యూస్ ఇండియా దినపత్రిక చిలకలూరిపేట ఇంచార్జ్ ఏప్రిల్ 10 పల్నాడు జిల్లా**:చిలకలూరిపేట: యడ్లపాడు మండలం మైదవోలులో కొలువైన శ్రీ పోలేరమ్మ తిరునాళ్లు ఏప్రిల్ 22వ తేదీన నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ తెలిపింది. ఈ తిరునాళ్లలో నియోజకవర్గంలోని భక్తులు వేలాదిగా పాల్గొంటారు. పోలేరమ్మని దర్శించుకొని పొంగళ్లు పొంగించి, మొక్కులు చెల్లించుకుంటారు. చుట్టు ప్రక్కల గ్రామాల వారు విద్యుత్ లైటింగ్ ప్రభలు ఏర్పాటు చేయడమే కాక, సాంస్కృతిక కార్యక్రమాల తోటి అలరించనున్నాయని తెలిపారు.

## ప్రగడవరం గ్రామంలో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ సిబ్బంది దాడులు కొనకళ్ళ చెన్నారావుని అదుపులోకి తీసుకున్న సీఐ



**చింతలపూడి జంగారెడ్డిగూడెం న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ**
చింతలపూడి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ డిపి ఈ ఓ ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం ప్రగవరం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా కొనకళ్ళ చెన్నారావు, అను వ్యక్తి కి సంబంధించిన ఒక ప్లాస్టిక్ కవర్ లో ఉన్న (5) లీటర్లు నాటు సారాయి ను స్వాధీనం చేసుకొని , అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు , అబ్దుల్ ఖలీల్, జె.జగ్గరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# కమ్మగూడలో ఇరు వర్గాల మధ్యన ఘర్షణ....

- ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టిన ఆందోళనకారులు...
- జర్నలిస్ట్ పై దాడి
- పరిస్థితిని అదుపు చేసిన వనస్థలిపురం పోలీసులు - కేసు నమోదు...



**ఎల్బీనగర్/ అబ్దుల్లాపూర్మట్, ఏప్రిల్ 09, (న్యూస్ ఇండియా ప్రతినిధి):** అబ్దుల్లాపూర్మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడలో బుధవారం ఉదయం ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్లాట్ల విషయంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న వివాదం మరోసారి తెరమీదకి రావడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు... తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ సర్వే నెంబర్ 241, 242, 243, 245 లలో ఉన్న ప్లాట్ల వద్ద ఈ వివాదం నెలకొంది పలువురు భూ కబ్జాదారులు మేడిపట్నం నుంచి మహిళలను బస్సులో తీసుకొచ్చి తమ ప్లాట్లలో నివాసం ఉంటున్నారని ప్లాట్ యజమానులను బెదిరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో వారిని ప్లాట్ల యజమానులు అడ్డుకున్నారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తాము గత 20 సంవత్సరాల నుంచి ఇల్లు కట్టుకొని ఇక్కడే జీవనం సాగిస్తున్నామని, కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఓపెన్ ప్లాట్లు తాత్కాలిక గోడలను కులుస్తుండగా అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం మొదలైంది. దీంతో ప్లాట్ల యజమానులు అక్కడే నివాసం ఉంటున్న వారు బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. అలాగే బెదిరించడానికి వచ్చిన వారి పలు బైక్లకు ఫ్లాట్ ఓనర్లు నిప్పుపెట్టారు. కమ్మగూడ సర్వే నెంబర్ 240 లోని 10 ఎకరాల భూమి విషయంలో వివాదంలో ఇరు వర్గాలు ఇప్పటికే కోర్టును ఆశ్రయించారు. ప్లాట్స్ ఓనర్స్, పట్టాదారులకు మధ్య కొనసాగుతున్న భూ వివాదం కోర్టులో కొనసాగుతుంది. దీంతో స్థానిక ప్రజలు ప్లాట్ల యజమానులు కబ్జాకు యత్నిస్తున్న వారిని అడ్డుకున్నారు. ఇరు వర్గాలు తీవ్రంగా ప్రతిఘటించడంతో ఉద్రిక్తత దారితీసింది. పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఘర్షణలో పలువురికి పలువురు గాయపడినట్లు తెలుస్తుంది. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తిరగబడడంతో కబ్జాకు యత్నిస్తున్న వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు భారీగా మోహరించి పరిస్థితులను అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**జర్నలిస్టు పై దాడి...**

కమ్మగూడలో జరుగుతున్న ఆందోళన కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టు పై కొందరు ఆందోళనకారులు దారికి పాల్పడ్డారు. తాను జర్నలిస్టులను చెబుతున్నప్పటికీ అల్లరి మూకలు చిలరైపోయి విధుల్లో ఉన్నటువంటి జర్నలిస్టుపై తీవ్రస్థాయిలో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో జర్నలిస్ట్ శ్రీనివాస్ కు గాయాలయ్యాయి. అక్కడే ఉన్నటువంటి వనస్థలిపురం పోలీసులు ఆందోళనకారులను చెరగొట్టడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అనంతరం దాడికి పాల్పడిన వ్యక్తుల్లో కొంతమంది జర్నలిస్ట్ శ్రీనివాస్ కు క్షమాపణ చెప్పినట్లు తెలిసింది.

## బస్సు ప్రమాద బాధితులకు ఎక్స్ గ్రేషియా విడుదల

- సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ఏలూరి లేఖ
- ఒక్క



**న్యూస్ ఇండియా దినపత్రిక చిలకలూరిపేట ఇంచార్జ్ ఏప్రిల్ 10 పల్నాడు జిల్లా**
బాధితకుటుంబానికి 15 లక్షలు మంజూరు
ౖక్షతగాత్రులకు రెండున్నర లక్షలు విడుదల
ౖసీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి
/చిలకలూరిపేట: పసుమర్రు చిలకలూరిపేట మధ్య గత ఏడాది మే నెలలో జరిగిన రోడ్డు (బస్సు)ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా విడుదల చేసింది. బస్సు ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకొని అండగా నిలవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి లేఖలు అందజేశారు. ఇటీవల చిన్నగంజాం పర్యటనలో ఈ అంశాన్ని ఎమ్మెల్యే ఏలూరి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధిత కుటుంబాల ఖాతాలో నేరుగా జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరికి సీఎంఓ నుంచి వెల్లడించారు. గత ఏడాది మే నెలలో బస్సు ప్రమాదంలో
చిన్నగంజాం మండలం నీలాయపాలెంకు చెందిన కాశీ బ్రహ్మేశ్వరరావు, లక్ష్మి , ఖ్యాతి (శ్రీసాయి), గొనసపూడికి చెందిన దావులూరి శ్రీనివాస్ మృతి చెందారు. మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.15 లక్షలు చొప్పున , క్షతగాత్రులకు రూ.2.50 లక్షలు చొప్పున విడుదల చేశారు. వారిలో ముప్పరాజు దుర్గా పూజ, ముప్పరాజు వెంకట సుబ్బారావు, దొప్పలపూడి భావన, దావులూరి అంజమ్మ లకు ఒక్కొక్కరికి రూ.15 లక్షలు చొప్పున , క్షతగాత్రులు బాడుగు సంజన, గడిపాటి తేజస్విని , దొప్పలపూడి భావన లకు ఒక్కరికి రెండున్నర లక్షలు చొప్పున నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలిచినందుకు సీఎం ఆ కుటుంబాల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



**న్యూస్ ఇండియా దినపత్రిక చిలకలూరిపేట ఇంచార్జ్ ఏప్రిల్ 10 పల్నాడు జిల్లా:**అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చిలకలూరిపేట లోని 30 మంది పారిశుధ్య కార్మికులకు 1,00,000/- విలువకలిగిన నిత్యావసర సరుకులు మరియు వ్యక్తిగత రక్షణ వస్తువులను ఉచితంగా ఇవ్వటం జరిగింది. పారిశుధ్య కార్మికులకు ప్రతినెలా సరుకులు ఇవ్వటం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మునిసిపల్ ౖచైర్మన్ %ూఎ% రఫ్ఫాని, కమిషనర్ శ్రీహరి, అసిస్ట్ సంస్థ అధినేత %ణతీ% జాష్టి రంగారావు, అసోసియేట్ డైరెక్టర్ లు %జీ% కృష్ణ హరీష్, విష్ణుప్రియ మరియు అసిస్ట్ సంస్థ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పారిశుద్ధ్యం పై అధికారులు దృష్టి సారించాలి.



**న్యూస్ ఇండియా దినపత్రిక చిలకలూరిపేట ఇంచార్జ్ ఏప్రిల్ 10 పల్నాడు జిల్లా:**
మండలంలోని బొప్పూడి గ్రామంలో రోడ్ల పక్కన ఎక్కడ పడితే అక్కడ పారిశుద్ధి ఎక్కువగా ఉన్న పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత ప్రజలు అధికారులపై ఆగ్రహవ్యక్తం చేస్తున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. మురుగు కాలువలో బ్లీచింగ్ ,ఫాకింగ్ లాంటివి ఏమి చేయడం లేదని మండిపడుతున్నారు. అనారోగ్యాలకు గురైతే అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు లాంటివి చేయవలసి వస్తుందని, అధికారులు మేలుకొని పరిశుద్ధం పై దృష్టి సారించాలన్నారు.

## జంగారెడ్డిగూడెం పట్టణంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**4.18 కోట్ల అభివృద్ధి పనులు**

**జంగారెడ్డిగూడెం న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ:**జంగారెడ్డిగూడెం టౌన్ చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ బుధవారం జంగారెడ్డిగూడెం పట్టణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు సుడిగాలి పర్యటన చేస్తూ బిజీబిజీగా గడిపేసారు. పట్టణంలో 4.18 కోట్ల వ్యయం కాగల అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. పట్టణంలో 69 లక్షలతో నిర్మించిన త్రాగునీటి పథకానికి, 2 కోట్ల 11 లక్షల వ్యయం కాగల రోడ్లకు ప్రారంభోత్సవాలు చేశారు .1.38 కోట్ల వ్యయం కాగల సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.

బుధవారం ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పది గంటల నుండి ఒంటిగంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి విన్నతుల సేకరించారు. అనంతరం పేద ప్రాంతాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రోజంతా పట్టణంలో బిజీబిజీగా తిరుగుతూ కేడర్ను ఉత్తేజ పరుస్తూ శాసనసభ్యులు రేషన్ కుమార్ ముందుకు సాగారు.



న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# పేరుకే పరామర్శ .. ప్రదర్శించినవన్నీ ఫ్యాక్షనిస్ట్ పోకడలే : మాజీమంత్రి ప్రత్తిపాటి

**న్యూస్ ఇండియా దినపత్రిక చిలకలూరిపేట ఇంచార్జ్ ఏప్రిల్ 10 పల్నాడు జిల్లా**

పోలీసుల బట్టలు ఊడదీయిస్తానన్న జగన్ వ్యాఖ్యలు ఏపీ పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చ

– తన తప్పు తెలుసుకొని జగన్ బేషరతు క్షమాపణ చెప్పేవరకు పోలీస్ వ్యవస్థ పోరాడాలి.

– పోలీస్ అధికారుల సంఘం న్యాయస్థానాల్ని ఆశ్రయించైనా జగన్ కు శిక్షపడేలా చూడాలి

“ చనిపోయిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించే పేరుతో జగన్ ఆడిన నాటకం, పోలీస్ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ఆయనలోని ఆధిపత్య భావజాలానికి, అహంకారానికి నిదర్శనాలనే చెప్పాలి. కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన వ్యక్తి, కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి, స్థానిక నాయకుల సమస్యలు విని వారిలో భరోసా నింపాలి. కానీ రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లెలో జగన్ చేసిన వీరంగం యాక్షన్ సినిమా క్లైమాక్స్ ను తలదన్నిందనే చెప్పాలి. పేరుకే పరామర్శ తప్ప జగన్ ప్రదర్శించినవన్నీ ఫ్యాక్షనిస్ట్ పోకడలే. పోలీసుల బట్టలు ఊడదీయిస్తానన్న జగన్ వ్యాఖ్యలు, ప్రజాస్వామ్యంలో ప్రజల రక్షణబాధ్యతల్లో తలమునకలైన పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చగా నిలిచాయి. మహిళా పోలీస్ అధికారులు ఆ జిల్లాలో విధి నిర్వహణలో ఉన్నారని తెలిసీ జగన్ అలా వ్యాఖ్యానించడం సిగ్గుచేటు. పోలీసులు సరిగా పనిచేయకపోతే జగన్ రాప్తాడులో స్వేచ్ఛగా పర్యటించి, యథేచ్ఛగా నోరు పారేసుకోగలిగేవాడా? తన పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ వద్ద, పాపిరెడ్డి పల్లె చుట్టూ రక్షణగా నిలిచిన వందలమంది పోలీసులు జగన్ కు



కనిపించలేదా? పోలీస్ వ్యవస్థ జగన్ తీరుని ఏమాత్రం ఉపేక్షించకూడదు. తమపై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా జగన్ క్షమాపణ చెప్పేవరకు రాష్ట్ర పోలీస్ వ్యవస్థ పోరాడాలి. ఆయన తన తప్పు తెలుసుకునేలా చేసి, పోలీసుల పవర్ ఏంటో తెలియచేయాలి. అప్పుడే మరోసారి వైసీపీ అధినేత ఒళ్లుతెలియకుండా వ్యవహరించడు. వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబు పోలీసుల్ని డ్యూటీ సక్రమంగా చేయమంటే, తమను ఏదో అన్నారని గొంతుచించుకున్న పోలీస్ అధికారుల సంఘం తక్షణమే జగన్ వ్యాఖ్యలపై న్యాయస్థానాల్ని ఆశ్రయించాలి. ఖాకీలను తూలనాడినితే తలెత్తే పర్యవసానాలు, పరిణామాలు తెలిసొచ్చేలా కఠిన శిక్ష పడేలా చూడాలి. సాటి మహిళా పోలీస్ సిబ్బందిని దూషించిన వ్యక్తికి ఇప్పుడు బుద్ధిచెప్పకపోతే, అతన్ని ఆదర్శంగా తీసుకొని మునుముందు వైసీపీ శ్రేణులు రెట్టింపు మదంతో రెచ్చిపోతారనే వాస్తవాన్ని పోలీస్ ఉన్నతాధికారులు గ్రహించాలి. “ అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ బాలికల కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం.......



**న్యూస్ ఇండియా, ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 09,** ఎమ్మిగనూరు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల లో 2025 – 2026 ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరము నకు సంబంధించి ఏప్రిల్ 7 వ తేది నుండి అడ్మిషన్లు, బ్రిడ్జి కోర్సులు ప్రారంభం అయ్యాయని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ సీ కే విజయరాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ రెండవ సంవత్సరం తరగతులు కూడా ఈనెల ఒకటో తేదీ నుండి జరుగుతున్నవని, విద్యార్థినులకు నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, నోట్స్ పుస్తకాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, కళాశాలలో మొదటి సంవత్సరములో చేరదలుకున్నవారు త్వరపడాలని . బాలికల కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి, ఎంఇసి, ఎం.బై. పి. సి.తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం గ్రూపులు కలవని , అదేవిధంగా ఉర్దూ మీడియం హెచ్ ఈ సి కూడా కలదన్నారు. కావున పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థినిలు వారి యొక్క ఫలితాల కోసం వెయిట్ ఎదురు చూడకుండా, నేరుగా కళాశాలకు వచ్చి మీకు నచ్చిన గ్రూపులో చేరవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నెల ఏడవ తారీకు నుంచి ఫస్ట్ ఇయర్ కు తరగతులు కూడా ప్రారంభమయ్యాయని,నామమాత్రమైన ఫీజుతో అన్ని సబ్జెక్టులకు అపార అనుభవం గల ప్రభుత్వ అధ్యాపకులచే నాణ్యమైన విద్య అందించబడుతుందని,అంతేకాక క్రమశిక్షణకు మారుపేరైన బాలికల కళాశాలలో పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం చేర్చాలని తల్లిదండ్రులు , విద్యార్థినులు త్వరపడాలని ప్రిన్సిపాల్ విజయరాణి కోరారు

గత సంవత్సరం నుండే మధ్యాహ్న భోజనం.

గత సంవత్సరం నుండే ప్రతి రోజు గుడ్డుతో ఉచిత మధ్యాహ్న భోజనము , రోజు మార్చి రోజు చిక్కీలు, రాగిజావ వంటి పౌష్టికహారం ఇవ్వబడుతుందని , విద్యార్థులు రోజు కాలేజీకి వస్తున్నారో లేదో అన్న విధ్యార్థినులపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని. విద్యార్థినులు తల్లిదండ్రులతో ప్రతి నెలవారి సమావేశము నిర్వహించబడుతుందనీ , ప్రోగ్రెస్ కార్డు ఉంటుందని తెలిపారు .

ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు

ప్రతి సంవత్సరము ఈ కళాశాలలో విధ్యార్థినులు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, మంచి ర్యాంకులు సాధించడం జరుగుతుందని, అంతేకాకుండా ఈ కళాశాలలో జనరల్ నాలెడ్జి, ఎస్సే రైటింగ్, వకృత్వ పోటీలు, పోటీ పరీక్షలకు ఎలా చదవాలి అనే విషయాల మీద శిక్షణ ఇవ్వబడుతుందని. ఇవే కాకుండా జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ , ఎంసెట్ వంటి పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. కావున మొదటి సంవత్సరంలో చేరబోయే విధ్యార్థినులు త్వరపడాలని ప్రిన్సిపాల్ తెలిపారు .ఈ కార్యక్రమంలో కళాశాల లక్ష్మయ్య , పద్మావతి , లైబ్రేరియన్ శ్రీనివాసులు లక్ష్మీ స్రవంతి , కావ్య శ్రీ , హరి కుమార్ , గంగావతి , శ్రీనివాసుల రెడ్డి , నాగేష్ చరిత్ర అధ్యాపకులు రవి ప్రభాస్ , అధ్యాపకేతర సిబ్బంది షేక్ హమీద్ , అరుణ్ కుమార్ , మద్దిలేటి , ప్రేమ కుమారి పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

- ఆరు నెలలుగా ఉన్న పెండింగ్ వేతనాలు ఇవ్వాలి...
- ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి...
- ఎంపీఓ కు సమ్మె నోటీస్ వినతిపత్రం...
- సిఐటియు జిల్లా నాయకులు ఈ నరసింహ..

**ఎల్బీనగర్/ అబ్దుల్లాపూర్మెట్, ఏప్రిల్ 09, న్యూస్ ఇండియా ప్రతినిధి:** అబ్దుల్లాపూర్మెట్టు మండలం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆరు నెలలుగా ఉన్న పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఈనెల 19 నుండి చేయబోయే సమ్మెను జయప్రదం చేయాలని మండల ఎంపీఓ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోవాలని. జీవో నెంబర్ 51 సవరించి, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రెండవ పిఆర్సి గ్రామపంచాయతీ వర్కర్లకు కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈనెల 19 నుండి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈలోపు ప్రభుత్వ స్పందించి వెంటనే ఆరు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన డ్రెస్సులు, సబ్బు, నూనెలు, ఇవ్వకపోతే సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలకు పనిచేస్తున్న, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది మంత్రులు మారినా అధికారులు మారిన పంచాయతీ సిబ్బంది, బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం



చేశారు. కావున వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పై సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, అంజయ్య, బాలయ్య, , లక్ష్మయ్య, జ్యోతి, కవిత, బిక్షపతి సుధాకర్ గ్రామపంచా సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలి...

**కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..**

**ఎల్బీనగర్, ఏప్రిల్ 09, న్యూస్ ఇండియా ప్రతినిధి:** నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అన్నారు. బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని లోని శాతవాహన నగర్ కాలనీలో 23.80 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న సంక్షేమ సంఘం భవనం మొదటి అంతస్తు పనులను బుధవారం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం ఎఇ రాజ్ కుమార్ తో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు అతి త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శర్మ, నాయకులు మహేష్ గౌడ్, విజయ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## స్మశానవాటికలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**న్యూస్ ఇండియా దినపత్రిక చిలకలూరిపేట ఇంచార్జ్ ఏప్రిల్ 10 పల్నాడు జిల్లా:** చిలకలూరిపేట: ఈనెల 20వతేదీన జరగబోవు క్రైస్తవ సమాజానికి ప్రధానమైన పండుగఅయిన ఈస్టర్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఏఎంజి స్వచ్ఛంద సేవా సంస్థ పక్కన గల స్మశాన వాటిక, ఆది ఆంధ్ర కాలనీ స్మశాన వాటిక, రాగన్నపాలెం స్మశాన వాటిక, చీరాల రోడ్డు స్మశాన వాటికలను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని టిడిపి కార్యదర్శి మద్దు మాల రవి, కొండ వీరయ్య, గట్టుపల్లి మాణిక్యరావు, మచ్చ వెంకటేశ్వర్లు, కొండేపాటి రమేష్, మూకిరి వీరాంజనేయులు, పరిశీలించారు. దీనిలో భాగంగా స్మశాన వాటిక లోని బోరు పంపులు రిపేర్ చేయుటకు, స్మశాన వాటిక శుభ్రం చేయుటకు శానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు, సునీత, ఏ ఈ ఆన్సర్, సంబంధిత అధికారులను చైర్మన్ ఆదేశించారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం




**చౌటుప్పల్, ఏప్రిల్ 9, న్యూస్ ఇండియా :** గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నేషనల్ హైవే-65, దండు మల్కాపురం గ్రామ శివారులోని సంగం హోటల్ పక్కన విజయ పైప్స్ కంపెనీ రోడ్డులో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. మృతుడిని గుర్తుపట్టుకు ఆనవాళ్లు, తెల్లటి షర్ట్ కాలర్ నెక్, కింద రెడ్ టీ షర్ట్, తెల్లటి రంగు జీన్స్ ప్యాంటు ధరించి, బక్క పలుచగా ఉండి.. తెలుపు, నలుపు రంగు గల గడ్డం మీసాలు, నలుపు రంగు తల వెంట్రుకలు, ఒంటిపై ఎరుపు రంగు దారం తాయత్తులు కలిగి ఉన్నాడు. ఎత్తు సుమారు 5.7 అడుగులు, వయసు సుమారు 55 – 60, చామలచాయ రంగు కలిగి ఉన్నాడు. వివరాలు తెలిసినవారు 8712662744, 8712662481 సెల్ నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

## కూటమి నాయకులతో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ సమీక్ష సమావేశం.



**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ:** జంగారెడ్డిగూడెం చింతలపూడి శాసనసభ్యులు జంగారెడ్డిగూడెం పర్యాటనలో భాగంగా పట్టణంలోని సూర్య ఫంక్షన్ హాల్ లో చింతలపూడి జంగారెడ్డిగూడెం మండల పట్టణ కూటమి కార్యకర్తలు, ముఖ్యనాయకులతో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ సమీక్ష సమావేశం అయ్యారు. కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కూటమి కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటానని ప్రతి కార్యకర్తకు హామీ ఇచ్చారు. ప్రతి బుధవారం నాలుగు మండలాల్లో కార్యకర్తలతో సమావేశం అయ్యేలా కృషి చేస్తాన అన్నారు. అనంతరం టిడిపి సభ్యత్వం కార్డులను సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తలకు టిడిపి సభ్యత్వం కార్డులను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల టిడిపి జనసేన బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ ఇండియా నిజం మా ఇజం

## హనుమాన్ జయంతి ఉత్సవాల రూట్ మ్యాప్ లను పరిశీలించిన: కమిషనర్ సుధీర్ బాబు..



ఎల్బీనగర్, ఏప్రిల్ 09, న్యూస్ ఇండియా ప్రతినిధి:హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయం, కొత్తపేట, చంపాపేట్, సింగరేణి కాలనీ, సరూర్ నగర్ లోని ట్యాంక్ బండ్ పోస్ట్ ఆఫీస్, గాంధీ విగ్రహం, దిల్సుఖ్ నగర్, సరస్వతి నగర్ వంటి ప్రాంతాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాల రూట్ మ్యాప్ లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. రాచకొండ పరిధిలోని సున్నితమైన ప్రదేశాలలో ఉత్సవాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతియుతంగా ఊరేగింపులు జరిగేలా చూడాలని, భక్తులతో, ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. మతసామరస్యానికి భంగం కలిగించే చర్యలను పోలిసు శాఖ ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. భక్తులు, ప్రజలు సంతోషంగా, శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ సందర్భంగా ఎల్బినగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి నరసింహా రెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

## కత్తి రూతమ్మ ను పరామర్శించి రూ.5000/- ఆర్థికసహాయం చేసిన ఇంచార్జి దద్దాల



న్యూస్ ఇండియా హనుమంతునిపాడు ఏప్రిల్09:హనుమంతునిపాడు మండలం అదే పంచాయతీ కి చెందిన కత్తి రూతమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా బాధపడుతున్న విషయం తెలుసుకొని మండల నాయకులతో కలిసి ఆమెను పరామర్శించి రూ.5000/- ఆర్థిక సహాయం చేసిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ సందర్భంగా ప్రస్తుతం రూతమ్మ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి,మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు గాయం బలరామిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సర్పంచ్ కత్తి రాజారావు,పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,బూతు కమిటీ విభాగం అధ్యక్షులు కస్తాల బాలాజీ,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీనివాస్ యాదవ్, ఇట్టెం కృష్ణ,శ్యామల సాంబిరెడ్డి,ఎరువా వెంకటరెడ్డి,వెంకట కాశయ్య,మోర సాంబ, ఆంజనేయులు,చెన్నారెడ్డి,మల్లికార్జున,కంది నారాయణ రెడ్డి,మాజీ కో-ఆప్షన్ షేక్ మౌలాలి, యక్కంటి శ్రీరాములు రెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,కొదమల కొండయ్య, ఈర్ల శ్రీను,కంటూ కేశవ,జుటిక మోజెస్,జుటిక భాస్కర్,జుటిక సాల్మన్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొదముల ఇస్సాకును పరామర్శించి రూ.5000/- ఆర్థిక సహాయం చేసిన ఇంచార్జి దద్దాల



న్యూస్ ఇండియా హనుమంతుని పాడు ఏప్రిల్09: హనుమంతునిపాడు మండలం అదే పంచాయతీ కి చెందిన కొదముల ఇస్సాకు ఇటీవల అనారోగ్యం కారణంగా బాధపడుతూ ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఈరోజు మండల నాయకులతో కలిసి ఇస్సాకును పరామర్శించి రూ.5000/- ఆర్థిక సహాయం చేసిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా ప్రస్తుతం ఇస్సాకు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు గాయం బలరామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సర్పంచ్ కత్తి రాజారావు,పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,బూతు కమిటీ విభాగం అధ్యక్షులు కస్తాల బాలాజీ, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీనివాస్ యాదవ్,ఇట్టెం కృష్ణ,శ్యామల సాంబిరెడ్డి,ఎరువా వెంకటరెడ్డి,వెంకట కాశయ్య,మోర సాంబ, ఆంజనేయులు,చెన్నారెడ్డి, మల్లికార్జున,కంది నారాయణ రెడ్డి,మాజీ కో-ఆప్షన్ షేక్ మౌలాలి, యక్కంటి శ్రీరాములు రెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,కొదమల కొండయ్య,ఈర్ల శ్రీను,కంటూ కేశవ,జుటిక మోజెస్,జుటిక భాస్కర్,జుటిక సాల్మన్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ రికవరీ మేళ' ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.

- సెల్ ఫోన్ పోగొట్టుకున్నారా..? సీఈఐఆర్ పోర్టల్ నందు దరఖాస్తు చేయండి.
- సీఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేయబడిన 332 మొబైల్స్ రికవరీ, బాధితులకు అందజేత.
- సీఈఐఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించిన :
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్.



సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, ఏప్రిల్ 09, న్యూస్ ఇండియా : గత 15 రోజుల క్రితం ఏర్పాటు చేయబడిన స్పెషల్ టీమ్స్ ద్వారా - 332 సెల్ ఫోన్ లను మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేశామని జిల్లా ఎస్పీ తెలియచేసారు. బుధవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి నందు ఏర్పాటు చేసిన "మొబైల్ రికవరీ మేళ" లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపియస్. మాట్లాడుతూ.. దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత 15 రోజుల క్రితం జిల్లా ఐటి-సెల్ సిబ్బందితో స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించామని తెలియచేసారు. సీఈఐఆర్ పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు నమోదు చేయబడిన 9878 దరఖాస్తులలో 2150 ఫోన్లను గుర్తించి, ఇదివరకే బాధితులకు అందించడం జరిగిందని, ఇందులో వాటిని ఈ రోజు "మొబైల్ రికవరీ మేళ" కార్యక్రమం ద్వారా బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని ఈ రోజుల్లో, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన సైబర్ నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డాట్ (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సీఈఐఆర్ పోర్టల్ ను 17-మే-2023 లో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ గారు వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సీఈఐఆర్.జివోవి.ఇన్) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు, దొంగిలించిన ఫోన్ లను, మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని, దొంగిలించబడిన ఫోన్ అని తెలియక, కొనుగోలు చేసిన అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారు అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, బెట్టింగ్ యాప్స్ మాటున సైబర్ నేరగాళ్లు పొంచి ఉన్నారని గుర్తించాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ ఆడిన, ప్రమోట్ చేసిన అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అని, కస్టమ్స్ అధికారినని, వీడియొ కాల్స్ వస్తే నమ్మరాదని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి అనవసర లింకు లను ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనట్లైతే వెంటనే 1930 కు కాల్ చేసి గాని, సైబర్ క్రైమ్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబర్ క్రైమ్.జివోవి.ఇన్) నందు గాని ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ స్పెషల్ టీం నందు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార, టెక్నికల్ అసిస్టెంట్ రాజలింగం, జ్యోతి, భవాని, స్నేహిత, ఇర్ఫాన్ అలీ, హరికృష్ణ, సతీష్, దీపక్, ఉదయ్, మమత, భారతి, ఇందిర, విజయ్, హరీష్ తదితర ఐటి సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# పేద విద్యార్థులకు అభయ హస్తం అమెజాన్ కంపెనీ

- ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి.
- గున్ గ ల్ గ్రామంలో నూతన డైనింగ్ హాల్ ప్రారంభం..

యాచారం ఏప్రిల్ 09 న్యూస్ ఇండియా ప్రతినిధి : పేద విద్యార్థులు చదువుకుంటున్న గున్గల్ మోడల్ పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా సహకరిస్తామని అమే జాన్ కంపేని వారు ముందుకు వచ్చి వనులు చేయించడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండల వరిధిలోని గున్ గ ల్ మాడల్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన డైనింగ్ హాల్, పేయింటిగ్ తదితర పునర్ నిర్మాణ పనులను అయన ప్రారంభించారు. ఈ సంధర్బంగా అయన మాట్లాడుతూ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల ఉజ్వల భవిషత్ కోసం అమే జాన్ కంపెని వారు సహకరించడం ఎంతో హర్షిచదగ్గ విషయమని అన్నారు. స్వచ్ఛంధ సంస్థలు సహకరిస్తే ప్రతి పాఠశాల ఎంతో అభివృద్ధి చేందుతుందని అన్నారు. అమే జాన్ కంపెని వారికి తమ సహయ సహకారాలు ఉంటాయని హమి ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మూళిక సదుపాయాలు కల్పిస్తే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో పోటి పడుతారని అన్నారు.. గతంలోనే మన్మోహన్సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 194 మోడల్ పాఠశాలలకు నిధులు కెటాయించారనే విషయాన్ని అయన గుర్తు చేశారు. పాఠశాలలో 600 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారికి నాణ్యమైనవిధ్య అందుతుందని అశాభావం వ్యక్తం చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పోర్త్ సిటీతో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ యూనివర్శిటి నిర్మాణ చేస్తున్నారని పెర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రేస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. ఫార్మాసిటీ పేరుతో గత ప్రభుత్వం కాలుష్యకారకమైన పరిశ్రమలు తెలవాలని చూసింది. కాని కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగ పడే కంపెనీలు పేడ్తుందని తెలిపారు. ఫోర్టుసిటితో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో అమే జాన్ కంపెని డేరెక్టర్ బ్రెయిన్ క్లీనర్ అమెరికన్ పాలసీ, సీనియర్ మేనేజర్ టైలర్ హాంగ్, శ్రీరామ్ క్లస్టర్ లీడ్ హైదరాబాద్ శంకరు, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డి,తెలంగాణ మోడల్ పాఠశాలల అడిషినల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి, ఎంపిడిఒ నరేంధర్రెడ్డి, తహశిల్దారు అయ్యప్ప, ఎంఈఒ పాండురంగారెడ్డి, సహకానయం చైర్మేన్ రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపిలు మాజీ శ్రీనివాస్ రెడ్డి, గజ్జి రామకృష్ణ యాదవ్, నాయకులు శేఖరా మామ, వరికుప్పల సుధాకర్, బిలకంటి శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, మచ్చ లక్ష్మణ్.. గిరమోని రవీంధర్, బుచ్చిరెడ్డి, కన్నారెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# పోషణ అభియాన్ ఆధ్వర్యం లోని పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్



సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, ఏప్రిల్ 09, న్యూస్ ఇండియా : ఈ నెల 8 నుంచి 22 వరకు పోషణ అభియాన్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, స్త్రీ ,శిశు సంక్షేమ,వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,వైద్య శాఖ,పంచాయతీ రాజ్ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ముఖ్యంగా మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత పై , 2. పోషణ ట్రాకర్ లో లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ ల పై అవగాహన, 3. పోషణలోపు ఉన్న పిల్లలను గుర్తించి పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషక ఆహారం కార్యక్రమంలో నమోదుచేసి వారి పోషణ స్థితిని మెరుగుపరిచే అవగాహన కార్యక్రమాలు, 4. ఊబకాయాన్ని తగ్గించే విధంగా జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చే విధంగా ఈ కార్యక్రమల ఉద్దేశం అన్నారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని తగ్గించడం ద్వారా పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు , కౌమార బాలికల ఆరోగ్యాన్ని మెరుగుపరచమే అని అన్నారు.రక్తహీనత ,తక్కువ బరువుతో జననాలు ,పోషకాహార లోపాలను తగ్గించడానికి లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 8 నుంచి 22 వరకు జిల్లా వ్యాప్తంగా పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు దీని ఉద్దేశాన్ని అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు .గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అవసరాలను వివరించలన్నారు. ఆహార పదార్థాల శక్తిని తెలియజేయడం , ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, డి ఆర్ డి ఓ జ్యోతి, జిల్లా వైద్యాధికారి, గాయత్రి దేవి, జడ్పీ సీఈవో జానకి రెడ్డి , ఇంజినింగ్ శాఖ అధికారులు, సీడీపీవోలు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండిన ప్రతి గింజల్లో రైతు చెమట చుక్కలు ఉంటాయి

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక కొడకండ్ల ప్రతినిధి గుర్రం ప్రభాకర్

కొడకండ్ల మండలంలోని, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్ల తో పాటు రామేశ్వరం రామవరం, , పాకాల గ్రామం లలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డిగారు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....

సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు కొంటాం.. రైతులకు అవసరమైన, బస్తాలు. తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చయాలని అధికారులకు సూచించారు. మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ,మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవారికీ సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నారు.. గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యింది. మన ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు, కొడకండ్ల మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయిస్తాననిఅన్నారు, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు ,ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు మౌలిక వసతులతోపాటు మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు..

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఏంచేస్తున్నావ్ %ూఎ%ూ చైర్మన్ , వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, %ూఏజి% డైరెక్టర్లు యూత్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు, మండల ముఖ్య నాయకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించే స్థితిలో లేము

-టీఎస్ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల జాయింట్ సెక్రెటరీ పసకంటి భాస్కరరావు



చౌటుప్పల్, ఏప్రిల్09, న్యూస్ ఇండియా, భవన యజమానుల వేధింపుల కారణంగా త్వరలో జరగబోయే డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించే స్థితిలో కళాశాల నిర్వాహకులు సిద్ధంగా లేరని తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పసకంటి భాస్కరరావు అన్నారు.

మాత్మ గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల విద్యార్థుల తరపున ప్రభుత్వము చెల్లించే ఫీజుల ద్వారా మాత్రమే కళాశాలను నిర్వహిస్తున్నందున డిగ్రీ కళాశాలకు గత నాలుగు సంవత్సరాలుగా ఆర్టిఎఫ్, ఎంటిఎఫ్ చెల్లించకపోవడం వలన చాలామంది పేద విద్యార్థులు, యాజమాన్యాలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గత 9 నెలలుగా వివిధ రూపాలలో నిరసన తెలియచేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు పట్ల ప్రభుత్వం వివక్షత చూపించడం తగదన్నారు. ఇట్టి నిస్సయ పరిస్థితులలో కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు గత ఆరు నెలలుగా జీతాలు చెల్లించే పరిస్థితిలో లేమని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కళాశాలలో నుండి నిర్వహిస్తున్న భవన యజమానులకు కూడా అద్దె చెల్లించలేకపోవడం వలన ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు.

కావున కళాశాల సిబ్బంది సహాయ నిరాకరణ చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.భవన యజమానులు భవనాల అద్దకులించాలని ఒత్తిడి చేస్తున్న కారణంగా త్వరలో జరగబోయే డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించే స్థితిలో లేమని అన్నారు. కావున ప్రభుత్వము తక్షణమే స్పందించి ప్రైవేట్ విద్యా సంస్థలను ఆదుకోవాలని కోరారు.

## డి ఆర్ డి ఓ వెలుగు ద్వారా లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ.



పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ..జీలుగుమిల్లి మండలంలో డి ఆర్ ,డి ఓ వెలుగు ప్రాజెక్టు ద్వారా ప్రధానమంత్రి సుచిత్ జాతి అభ్యుదయ యోజన, ఎస్సీ కార్పొరేషన్ ,సబ్సిడీ మరియు వడ్డీ లేని రుణముతో జీవన సాయం కల్పించిన స్కీం ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయలు చెక్కును, లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము ,వైస్ ప్రెసిడెంట్ పోతుల రాజుకుమార్ ,ఏపీఎం రూన్నీ , సిసి అరుణ లబ్ధిదారులు పాలూజి వెంకయ్యమ్మ ,బొంతు సామ్రాజ్యం ,పింగళి నాగమణి ఉన్నారు.

## పెంచిన వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి.



సిపిఐ, సిపిఎం నాయకుల డిమాండ్

న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 09 (మహబూబాబాద్ జిల్లా స్టాప్ రిపోర్టర్ డి వీరాంజనేయులు)కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ , డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని సిపిఐ సిపిఎం పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు ,ఎండి యాకూబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో సిపిఐ, సిపిఎం నాయకులు గాంధీ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు 41% తగ్గినా గాని భారతదేశంలో వంటగ్యాస్ మరియు డీజిల్ ధరలను విపరీతంగా పెంచి పేద, మధ్య తరగతి ప్రజలను దోపిడీ చేస్తుందని వారు అన్నారు. దీపం పథకంలో మంజూరైన అట్టడుగు పేద వర్గాల మీద కూడా ఈ భారం పాడటమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న ఆరు సిలిండర్ల మీద కూడా దీని ప్రభావం తీవ్రంగా చూపిస్తుందని అన్నారు దేశంలో గ్యాస్ డీజిల్ ధరలను పెంచడంలో ఆంతర్యం ఏమిటో మోడీ తెలపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్పటికైనా క్రూడ్ ఆయిల్ ధరలను బట్టి ఈ దేశంలో డిజిల్ ,పెట్రోలు, వంటగ్యాస ధరలను తగ్గించి పేద మధ్యతరగతి అట్టడుగు వర్గల ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో ఈ ధరల మీద ప్రజాస్వామ్య వాదులకును కలుపుకొని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు ఓమా బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, ఘనపురం లక్ష్మన్ , సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, జమ్ముల శీను, ధరావత్ యాకన్న, కొత్త వెంకటరెడ్డి, కాంతం, యాదగిరి, పెరమళ్ళ మధుబాబు ఏఐటీయూసీ సూరబోయిన వీరన్న ముద్రబోయిన వెంకన్న బొల్లు వెంకన్న దూదయ్య నూకల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్య లేకుండా చూడండి:ఎంపీపీ సావిత్రి



న్యూస్ ఇండియా హనుమంతునిపాడు ఏప్రిల్09:ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్ నందు జరిగిన జిల్లా అడ్వైజరీ కమిటీ (దిశ) మీటింగ్ లో హెచ్.ఎం.పాడు మండల పరిషత్ అధ్యక్షురాలు గాయం సావిత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ గాయం సావిత్రి మాట్లాడుతూ హనుమంతునిపాడు మండలంలో వేసవిలో నీటి ఎద్దడి పరిష్కారానికి మండలంలోని చెరువులకు సాగర్ జలాలతో నింపి వేసవిలో నీటి ఎద్దడి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చేయవలసిందిగా కోరారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై న్యాయ విచారణ చేపట్టాలి.......

- బిజెపి ప్రభుత్వంలో ముస్లిం క్రైస్తవులు పై దాడులు....
- సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్డీపిఐ).



ఎమ్మిగనూరు, ఏప్రిల్ 9( తెలుగుప్రభ) పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి పై న్యాయ విచారణ చేపట్టాలని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్డీపిఐ) ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షుడు ఎం హుస్సేన్ బాషా బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రవీణ్ మృతి కు బాధ్యులైన వారిని గుర్తించి శిక్షించాలి. ప్రవీణ్ మృతి చెంది 12 రోజులకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ యంత్రాంగం పోస్టు మార్టం నివేదిక ను బహిర్గతం చేయకుండా ఉండటం వల్ల అనుమానాలకు బలం చేకూర్చుతుంది. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వంలో ముస్లిం, క్రైస్తవులు పై దాడులు తీవ్రం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుల, మత ప్రాంతీయ విభేదాలు సృష్టించి బిజెపి రాజకీయ లబ్ధి పొందుతుందని ఆరోపించారు.

## జాతీయ స్థాయి డాడ్జ్ క్రీడలకు బనవాసి లాలప్ప ఎంపిక.

- ఏప్రిల్ 25 నుండి 27 వరకు ఉడిపి లో పోటీలు..
- ఆనందం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, గ్రామస్తులు



న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు, ఏప్రిల్ 09,డాడ్జ్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామానికి చెందిన కురువ లాలప్ప ఎంపిక అయ్యాడు. బుధవారం బనవాసి గ్రామంలో లాలప్ప తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. లాలప్ప తండ్రి కురువ వెంకోబ మీడియాతో మాట్లాడారు. 2025 మార్చి 16 తేదీన కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో ఏపి డాడ్జ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెలక్షన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టీపీ కంబి రెడ్డి,కార్యదర్శి ఆర్ సబీర్ సమక్షంలో పురుషులకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. సెలక్షన్ లో వయస్సు తో సంబంధం లేకుండా క్రీడాకారులు పాల్గొన్నారు.ఏప్రిల్ 25 నుండి ఏప్రిల్ 27 వరకు కర్ణాటక రాష్ట్రం ఉడిపి లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో కురు వ లాలప్ప పాల్గొంటారు. లాలప్ప చిన్నప్పటి నుండి క్రికెట్ (కేడిసిఏ), సాఫ్ట్ బాల్ ఇంటర్ (డిస్ట్రిక్), రగ్బీ( అల్ ఇండియా) క్రీడలలో లాలప్ప ఉత్తమ ప్రతిభ చాటుతున్నారు. పీఈటి ట్రైనర్ గా వృత్తి ను కొనసాగిస్తూ డాడ్జ్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం గర్వంగా ఉందని తల్లిదండ్రులు , బంధు మిత్రుల ఆనందం వ్యక్తం చేశారు. లాలప్ప ఇదే స్ఫూర్తి ను కొనసాగించి విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై - అవగాహన కార్యక్రమం

న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 09 (మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డి వీరాంజనేయులు)మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు అవగాహనలో భాగంగా బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, దోర్నకల్, తదితర మండలాల్లో మల్బరీ సాగు పై పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటల కు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేయాలని రైతులందరితో అన్నారు. మల్బరీ సాగు చేస్తూ రైతులు 2 ఎకరాలకు 3 లక్షలు రూపాయల నికర ఆదాయం పొందుతు న్నారన్నారు. మల్బరీ సాగు కు మొక్కల పై, పట్టు పురుగుల పెంపకం షెడ్ నిర్మాణం కు, స్టాండులు, మెటీరియల్ మొదలైన వాటికి 4 లక్షల వరకు రాయితీ ప్రభుత్వం కల్పిస్తుంది అని తెలిపారు. మొక్క నాటిన నుండి పట్టు గూళ్ళ మార్కెటింగ్ వరకు రైతు లు పాటించవలసిన పలు మేలైన యాజమాన్య పద్ధతులు ను రైతులకు తెలిపినారు. రైతులు బోర్లు, బావులు క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, ఆకు కూరలు, పుదీనా,పూలు, సుగంధ ద్రవ్యాలు, మల్బరీ, మునగ, వెదురు, ఔషధ పంటలు, తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయాన్ని పొందాలని తెలిపినారు. ఈ సందర్భంగా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి.వెంకన్న, రాజయ్య %ు% పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

న్యూస్ ఇండియా

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో జిల్లాను ముందంజలో ఉంచాలి:-

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి




న్యూస్ ఇండియా తెలుగు ఏప్రిల్ 09 (మహబూబాబాద్ జిల్లా స్టాప్ రిపోర్టర్ డి వీరాంజనేయులు)బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (%మీఎూాం%) తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్( %ూాూవీ%) సెంటర్లో జరుగుతున్న ఆరోగ్య సేవలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల నమోదు 12 వారంలో చేయాలని, గర్భిణీ స్త్రీలను మొదటి రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్ లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పంపించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ అన్ని కూడా సర్వీస్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆయుష్మాన్ ఆరోగ్యం మంది సెంటర్ లో జరిగే సేవలు అన్ని ముందంజలో ఉంచాలని, పుట్టిన దగ్గరి నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ కూడా టీకాలు అందరికీ పడేలా చూడాలని, 30 సంవత్సరాల పైబడిన వారందరికీ బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు చేయించుకోనేలాగా ప్రజలలో అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరికి ఆ బా కార్డ్ అకౌంట్ క్రియేట్ చేయాలని, జిల్లాను ముందంజలో ఉంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె వి రాజు, గీత, డిడియం సౌమిత్,రాజ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత



న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక కొడకండ్ల ప్రతినిధి గుర్రం ప్రభాకర్

జనగాం జిల్లా కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామం లో ఉప్పునుతుల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెదగా వారి కుమారుని 2005-06 లో చదివిన విద్యార్థులు

అందరు కలిసి 30 వేల రూపాయలు కుటుంబానికి అందచేయడం జరిగింది, వారి కుటుంబానికి అడగ ఉంటామని తోటి స్నేహితులు చెప్పడం జరిగింది,

## 25 వ వార్డులో బీటీ రోడ్డు 69.44 లక్షలతో శంకుస్థాపన చేసిన చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్.



జంగారెడ్డిగూడెం టౌన్ న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ.

జంగారెడ్డిగూడెం పట్టణంలో బుధవారం చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. పట్టణంలోని 25వ వార్డులో లలితా దేవి గుడి దగ్గర నుండి గోకుల పారిజాత గిరి ఆర్చ్ వరకు, 69.44 లక్షలతో 650 మీటర్ల పొడవు ఐదు మీటర్లు వెడల్పు తో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి , మరియు కూటమి నాయకులు తెలుగుదేశం, బిజెపి, జనసేన మిత్రపక్షాలు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాధనతో మహిళలు అన్ని రంగాల్లో రాణించవచ్చు

- అదే షీరోస్ ముఖ్య ఉద్దేశ్యం



న్యూస్ ఇండియా:నర్సంపేట:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పుస్తక మిత్ర (షీరోస్), లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో

విజ్ డమ్ హై స్కూల్ లో బాలికలచే అనేక రంగాల్లో విశిష్ట సేవలు అందించి, స్త్రీలు అన్నింటా ఘనులని చాటి చెప్పిన ఎందరో త్యాగధనులైన తమ తమ రంగాల్లో ఖ్యాతి గడించిన స్త్రీమూర్తుల ఏకపాత్రాభినయాలతో పాఠశాలకు చెందిన 50 మంది బాలికలు, తమ పాత్రకు తగ్గ వేషాధారణలతో అభినయించడం జరిగిందని పాఠశాల డైరెక్టర్ జావేద్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుదలే ఆయుధంగా, విజయ శిఖరాలను అధిరోహించి మార్గదర్శకులుగా నిలిచిన మగువల మహోన్నత చరితలు నిత్య పారాయణియాలు. నేటి ఆధిపత్య ప్రపంచంలో అవకాశాలు అందిపుచ్చుకోవడం, అందలాన్ని అధిరోహించడం అంత సులువేమి కాదు. ఒక లక్ష్మీబాయి ఝాన్సీ రాణి గా మారిన తీరు, ఒక కల్పనా చావ్లా అంతరిక్షాన్ని వశపరచుకోవడంలో, ఒక మదర్ థెరిస్సా ప్రేమైక మూర్తిగా నిలవడంలో, ఒక సుధా మూర్తి రాజ్యసభలో అడుగిడడంలో, ఒక విమలా హారిస్ వైట్ హౌస్ కు చేరడంలో, ఒక ఐశ్వర్యరాయ్ సినీ ప్రపంచాన్ని ఏలడంలో, ఆనంది గోపాల్ జోషి ప్రథమ మహిళా వైద్యురాలినిగా రాణించడంలో, రీటా ఫారియా ప్రపంచ ప్రథమ మహిళా అందగత్తెగా (మిస్ యూనివర్స్), సరోజినీ నాయుడు నైటింగేల్ ఆఫ్ ఇండియా గా, అన్నమో రామచంద్రా అన్నవారి ఆకలి తీర్చిన మహా ఇల్లాలు డొక్కా సీతమ్మ, సంఘసంస్కర్త రచయిత్రి దుర్గాబాయి దేశ్ ముఖ్, కాకతీయ వంశ వీర వనిత రాణి రుద్రమా దేవి, భారతదేశ తొలి ఏకైక మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వంటి వీర వనితల్లో పోరాటమే అడుగడుగునా లక్ష్యాన్ని చేరాలన్న ఆరాటమే కనిపిస్తుంది. ఇటువంటి అతివల మహోన్నత చరితను వివరిస్తూ, మేము సైతం వీరిని స్ఫూర్తిగా తీసుకుంటూ, చక్కటి కృషితో రాణించి భారత దేశ చరిత్రలో నిలుస్తామని ఈ బాలికలు ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లీడ్ లైబ్రరీ ఫౌండర్, కవి కాసుల రవికుమార్ గారు మాట్లాడుతూ హీరోస్ గురించి మనం తరచుగా మాట్లాడుకుంటామని, ప్రపంచ చరిత్రను తిరగరాసిన మహిళలను వెలుగులోకి తెస్తూ నేటి మహిళల్లో స్ఫూర్తినింపడమే షీరోస్ ముఖ్య ఉద్దేశ్యమని, డాక్టర్ సి.ఏ ప్రసాద్ గారి నేతృత్వంలో, లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. విద్యార్థులు నిరంతరం టెలివిజన్, ఫోన్ లతో గడపక పుస్తకాలే తమ మిత్రులుగా మార్చి తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను ఎంతగానో చదవాలని వారు పేర్కొన్నారు. దీనివల్ల మానసిక రుగ్మతల నుండి దూరం కావచ్చని తెలిపారు. బాలికలు ప్రారంభ దశ నుండే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని కేవలం చదువుల్లోనే తమ ప్రతిభను చూపక, తాము కోరుకున్న రంగాల్లో ప్రావీణ్యతను కనబరిచి వెలుగులోకి రావచ్చని పాఠశాల డైరెక్టర్ జావేద్ గారు తెలిపారు. తదనంతరం అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, ఏకపాత్రాభినయంతో రాణించిన పాఠశాల విద్యార్థినిలను లీడ్ లైబ్రరీ ద్వారా చక్కని పుస్తకాలను బహుమతులుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, గైడ్ టీచర్స్ రవీందర్, సుకన్యలతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు పై ఫర్టిలైజర్స్ షాప్ దాడి

- దాడి చేసిన దుర్గ ఫర్టిలైజర్స్ షాప్ వ్యాపారి ప్రవీణ్ కుమార్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- రైతు సంఘాల డిమాండ్

న్యూస్ ఇండియా:నర్సంపేట:నర్సంపేట మండలం బాంజిపేట గ్రామానికి చెందిన పిట్టల మల్లయ్య %ం/శీ%పిట్టల రాములు వయస్సు 46 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయ రైతు పైన గత నాలుగు రోజుల క్రితం దుర్గా షాప్ ఫర్టిలైజర్ వ్యాపారి దౌర్జన్యంగా పంటను ఎత్తుకుపోవుటకు ప్రయత్నించగా అడ్డుకున్న రైతుపై దాడి చేసిన విషయంలో ఈరోజు రైతు సంఘాల ఆధ్వర్యంలో బాంజిపేట గ్రామానికి వెళ్లి పరిశీలించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమి డి శ్రీనివాస్, తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, అధ్యక్షులు బుర్ర ఆనంద్, మాస్ లైన్ రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు అద్దూరి రాజు వెళ్లి ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది.

పిట్టల మల్లయ్య అనే రైతు తనకు ఉండబడిన వ్యవసాయ క్షేత్రంలో సాగుకోసం పురుగు మందులు పక్క ఊరులోని (చంద్రయ్యపల్లి) గ్రామంలోని ప్రవీణ్ కుమార్ రెడ్డి ఫర్టిలైజర్ షాప్ దుర్గ షాప్ వద్ద 4సం?ల క్రితం వారి వద్ద మందులు కొనుగోలు చేసుకొని తమ పంటలకు పురుగులు మందులు వాడటం జరిగినది. అట్టి దుర్గ షాపులో ఫర్టిలైజర్ యజమానికి ఇంకా 20,000/- రూపాయలు బాకీ ఇవ్వాల్సి ఉంది. ఫర్టిలైజర్ యజమాని ప్రవీణ్ కుమార్ రెడ్డికి వచ్చే నెల వరి పంట మీద వచ్చే డబ్బులతో బాకీ చెల్లిస్తానని వారికి వివరించడం జరిగింది. గత నాలుగు సంవత్సరములు గా పంటలు సరిగా రాక కనీసం తెచ్చిన బాకీలు తీర్చలేని పరిస్థితిలోరైతు ఉన్నాడు. దానికి తోడు ఈ మధ్య కాలంలో పాప పెళ్లి విషమై ఖర్చులు అప్పులు అయి ఉండెను. కాబట్టి సకాలంలో చెల్లించ లేక వరి మీద వచ్చే డబ్బులతో మిగితా 20,000 చెల్లిస్తానని చెప్పినప్పటికి శుక్రవారం సాయంత్ర మొక్క జొన్నలు ఉన్న ఖల్లం దగ్గరికి తన కిరాయి మనఘలతో, హమాలీలను తీసుకొని వచ్చి నా అనుమతి లెకుండా ఆరబోసుకున్న మొక్క జొన్నలను,సంచులలో అక్రమంగా దౌర్జన్యం చేసుకుంటూ నింపు చుండగా రైతు అడ్డుకున్నాడు.అయినప్పటి రైతుపై దుర్భషలాడుతూ దాడి చేసి కోట్టి వారి వ్యక్తులతో నెట్టివేయించి రైతు మల్లయ్య కు సంబంధించిన బండిని టూవీలర్ బైక్ తీసుకొని వెళ్లడం జరిగింది. వెళ్తున్న క్రమంలో ప్రవీణ్ కూమార్ రెడ్డి నిన్ను చంపినా నన్ను అడిగే వారు లేరని, నీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోమని అతనిపై దాడి చేసి వెళ్లి పోయాడు. నాకు న్యాయం



చెయ్యాలియని పిట్టల మల్లయ్య దుర్గ ఫర్టిలైజర్ వ్యాపారి ప్రవీణ్ కుమార్ రెడ్డి పై నర్సంపేట అదే రోజు పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇవ్వడం జరిగినది. కానీ పోలీసులు అతనిపైన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కావున ప్రభుత్వము అధికారులు,పోలీసు అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా దౌర్జన్యం చేసి రైతుపై దాడి చేసిన ఫర్టిలైజర్ వ్యాపారి ప్రవీణ్ కుమార్ రెడ్డి పైన మరియు అతని అనుచరుల పైన చట్ట రీత్యా చర్యలు తీసుకోగలరని, లేనిచో చర్యలు తీసుకునే వరకు ఆందోళన కొనసాగిస్తామని,రైతు సంఘాల నాయకులు మాట్లాడడం జరిగినది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు భూమా అశోక్, ఈరెల్లి రామచందర్ శివరాత్రి కుమారస్వామి ఎలకంటి కుమారస్వామి ఓదెల రాజయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం టౌన్ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి



జంగారెడ్డిగూడెం న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ:జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కు కార్మికులు వినతిపత్రం సమర్పించారు. బుధవారం శాసనసభ్యులు ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాలు చెల్లింపు, పనుల అప్పగింత, నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖ పూర్తి బాధ్యతలు ఉండాలని, ప్రైవేట్ ఏజెన్సీగా అప్పజెప్పొద్దని, ఆప్కాస్ ఔట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను ఎన్ఎంఆర్ లు, ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని అప్పటివరకు మినిమం స్కేల్ 35 వేల రూపాయలు ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాలగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవులు ఎన్కాష్మెంట్ మరియు పెండింగ్ లో ఉన్న హెచ్ఆర్ఏడిఏ సత్వర విడుదల చేయాలని ,పారిశుధ్య ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలని, పలు డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కూనపాముల విగ్నేష్, జంగారెడ్డిగూడెం మండల ఏఐటియుసి కార్యదర్శి కుంచె వసంతరావు, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు కంతేటి వెంకట్రావు, బొక్క శీను ,సుబ్బారావు, కొత్తూరు శీను, ఎల్ ప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు

## గురవాయి గూడెం అయ్యప్ప స్వామి దేవస్థానం లో 12వ వార్షికోత్సవం బుధవారం నుండి మొదలు కమిటీ చైర్మన్ కేసరి రామిరెడ్డి

జంగారెడ్డిగూడెం టౌన్ న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ:ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవయ్య గూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీహరి హరసత అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో ద్వాదశ 12వ వార్షికోత్సవాలు బుధవారం నుండి ప్రారంభమైనవి మొదటిరోజు పూజా కార్యక్రమంలో భాగంగా వీరంకి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యహవచనము, గోపూజ, అఖండ దీపారాధన ,నవగ్రహ వాస్తు యోగిని ప్రధాన మండపారాధన, కలశ స్థాపన ,అగ్ని ప్రతిష్టాపన ,లక్ష్మీ గణపతి నవగ్రహ హెూమం అంగరంగ వైభవంగా జరిగినవి ఈ పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు శాశ్వత కమిటీ చైర్మన్ కేసరి రామిరెడ్డి గారు, డెవలప్మెంట్ చైర్మన్ చామర్తి శ్రీరాములు గారు, ప్రెసిడెంట్ చిన్ని వాసు స్వామి సెక్రెటరీ గంగు జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి కోన పార్వతి, తమ్మన వెంకటేశ్వరరావు నెక్కలపూడి సూర్యచంద్రరావు, గుంట్ల వెంకటేశ్వరరావు, కొల్లిపర కృష్ణారావు ,రొక్కం కృష్ణారావు ,పోలు మాల్యాద్రి రెడ్డి, బాకి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని స్వామి వారి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిపించినారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు .



# ఘనంగా ఎన్.ఎస్.యు.ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 9, న్యూస్ ఇండియా :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ఎన్.ఎస్.యు.ఐ 54 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్.ఎస్.యు. ఐ రాష్ట్ర కార్యదర్శి భీమనపల్లి శివ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎన్ ఎస్ యు ఐ జెండా ఆవిష్కరణ గావించారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోయ నవీన్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పోతగాని శివ, ఎర్ర శ్రీధర్, బోయశివ, బోయ ప్రకాష్, యువజన




నాయకులు బోయ నిరంజన్, బోయ సంపత్, తూర్పుంటి వంశీ, బోయ అరవింద్, బోయ రాజు పాల్గొన్నారు.

## బంకమట్టితో అద్భుతాలు





**న్యూస్ ఇండియా శ్రీరంగాపూర్:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామలో యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు రాయినపల్లి శ్రీనివాస్ విద్యార్థులకు బంకమట్టితో అద్భుతాలు చేయవచ్చునని నిరూపించారు.ఈ నెల 11న మహాత్మ జ్యోతిబాపూలే జన్మదినాన్ని పురస్కరించుకుని పూలే మట్టి విగ్రహాన్ని తయారు చేస్తే విద్యార్థులకు చూపించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రామచంద్రయ్య,ఉపాధ్యాయ బృందం శ్రీనివాసును అభినందించారు

## కార్మిక నాయకుడికి ఘన నివాళులు



**చౌటుప్పల్, ఏప్రిల్ 09, న్యూస్ ఇండియా :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పలలోని వంశీ రబ్బర్ కంపెనీ కార్మిక నాయకుడు కే ఎన్ మూర్తి వంశి రబ్బర్ కంపెనీలో కార్మికునిగా 1996 సంవత్సరంలో చేరి అక్కడి కార్మికుల సమస్యల సాధనకై పోరాడి కార్మిక సంఘ నిర్మాణానికి ఎంతో కృషి చేశారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, సిపిఎం మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ లు తెలిపారు. కార్మిక నాయకుడు మూర్తి గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించగా వారి భౌతిక కాయంపై సిఐటియు జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, సిపిఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్,సందగళ్ళ సతీష్ గౌడ్, నాయకులు బందారు నరసింహ, భాండ్లపల్లి స్వామి, తూర్పునూరి మల్లేష్, ఎం యుగంధర్ రెడ్డి, బి మల్లేశం, కొత్త సత్తయ్య, బత్తుల రమేష్, ఏ.వెంకటేశ్వర్లు,గోపాల్ రావు,బాతరాజు గణేష్, బోరం కృష్ణారెడ్డి, అమ్మనగంటి శంకర్, కలకుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి..



**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ డిమాండ్...**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 09, న్యూస్ ఇండియా ప్రతినిధి:** పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని దేశవ్యాప్త పిలుపులో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేసి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు తగ్గుతుంటే భారత దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపే విధంగా గ్యాస్ ధరలు పెంచడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ పై 50 రూపాయలు ధరలు పెంచడం వల్ల ఇతర నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే పెరిగిన ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉచిత సన్న బియ్యం అంటూనే మరోపక్క ఇలాంటి గ్యాస్ ధరలు పెంచడం ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తు ప్రజలపై భారాలు మోపడం ద్వారా మోడీకి ఎవరి మీద ప్రేమ ఉందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో ఇబ్బందులు పడుతూ వారు కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే ప్రజల జీవనం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని మహిళలు మళ్లీ కట్టెల పొయ్యి మీద వంట చేసుకునే రోజులు బిజెపి తీసుకువచ్చే విధంగా విధానాలు అవలంబిస్తున్నారని ఎద్దేవా చేశారు. కనుక వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన కేంద్ర ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా నాయకులు జంగయ్య, జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల నాయకులు వెంకటేష్, ముసలయ్య, ఆనంద్, లింగస్వామి, నరసింహ, జంగయ్య, ప్రభుదాస్, శంకర్, వీరేష్, స్వామి, దాసు, యాదగిరి, బిక్షపతి, బాలరాజ్, మహేష్, తరంగ్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిగండ్ల ఎస్సైగా కృష్ణపావని నియామకం.

**న్యూస్ ఇండియా, రిపోర్టర్ నవ కుమార్, ప్రకాశం జిల్లా, వెలిగండ్ల ఏప్రిల్ 09:** జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఉత్తర్వుల మేరకు మహిళా పోలీస్ స్టేషన్‌లో అటాచ్‌మెంట్‌లో విధులు నిర్వర్తిస్తున్న కృష్ణపావనిని వెలిగండ్ల పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా నియమించారు. కృష్ణపావని గతంలో మహిళల రక్షణ, గృహహింస కేసుల విచారణలో నిష్ణాతురాలిగా పేరు తెచ్చుకున్నారు. ఆమె కృషితో పలు కేసుల వేగంగా పరిష్కారమయ్యాయి. తాజా పోస్టింగ్‌తో గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు కాపాడటంలో ఆమె కీలక పాత్ర పోషించనున్నట్లు అధికారులు తెలిపారు.



## ఎమ్మిగనూరు లో ఘనంగా 55వ ఆవిర్భావ దినోత్సవం.......

**విద్యార్థుల సంక్షేమమే ఎన్ఎస్యుఐ లక్ష్యం.......**

**ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్.**

**న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 09,** భారతరత్న,తొలి మహిళ ప్రధానమంత్రి,పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ స్థాపించిన కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ) 55వ ఆవిర్భావ దినోత్సవంను బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థుల తో కలిసి ఘనంగా నిర్వహించారు.ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం అంటూ నినాదాలు చేశారు.అనంతరం ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ మాట్లాడుతూ 1971 సంవత్సరం ఏప్రిల్ 9న ఢిల్లీలో ఎన్ఎస్యుఐ విద్యార్థి విభాగాన్ని ఇందిరా గాంధీ ప్రారంభించారని,విద్యార్థుల సమస్యలపై, సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై , విద్యార్థులు యువత స్పందించి పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ,అందుకే ఎన్ఎస్‌యుఐ ఆవిర్భవించిందన్నారు. విద్యార్థుల సంక్షేమమే ఎన్ఎస్యుఐ లక్ష్యమని తెలిపారు. చదువు, స్వేచ్ఛ, ఉపాధి, భారతదేశంలో ప్రతి ఒక్కరికి అందించడము కోసం ఎన్ఎస్ యుఐ నిరంతరంగా పోరాడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కారంలో విఫలం చెందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ ,సతీష్, రాజశేఖర్, కార్తీక్, హనుమంతు, ప్రవీణ్ కుమార్,ధర్మేంద్ర, మల్లి, ఉమేష్,తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంక్ ఆఫ్ ఇండియా దర్భ గూడెం బ్రాంచ్ వారి సౌజన్యంతో 5000 విలువగల విద్యార్థుల కు సామాగ్రి పంపిణీ



**జంగారెడ్డిగూడెం న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ:** దర్భ గూడెం బుధవారం బ్యాంక్ ఆఫ్ ఇండియా ధర్భ గూడెం వారి సౌజన్యంతో సుమారు 5000 రూపాయలు విలువ గలిగిన నోట్ పుస్తకాలను, ఇతర సామాగ్రి 2025-26 విద్యా సంవత్సరంనకు పాఠశాల విద్యార్థులకు అందించి ఉన్నారు, బ్యాంకు మేనేజర్ షేక్ రమీజ్ రాజా ,అసిస్టెంట్ మేనేజర్ లెంక సీతం నాయుడు గారు.

అసిస్టెంట్ మేనేజర్ శ్రీ లెంక సీతం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి అనేక ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడినారని వారు కూడా ప్రభుత్వ బడిలోనే చదివిఈ స్థాయికి ఎదిగానని విద్యార్థులకు తెలియజేశారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ .మురళీమోహన్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు పుస్తకములు చదువుకోవడానికి స్టడీ మెటీరియల్ సహాయం చేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీ షేక్ రమీజ్ రాజా గారికి, ధన్యవాదములు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా, దర్భ గూడెం సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఎం మురళీమోహన్, ప్రధానోపాధ్యాయులు వై విజయ కుమారి, సహోపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు.

## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ



**న్యూస్ ఇండియా రిపోర్టర్ గౌర్రె భరత్ గూడూరు :** గూడూరు మండలంలో గత రాత్రి కురిసిన అకాల వర్షానికి మరియు గాలి దుమారానికి పంట పొలాలు దెబ్బ తిన్నాయన్న సమాచారంతో క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడం జరిగింది గూడూరు మండలం లోని గూడూరు , సీతానాగారం , కోబల్ తండా , పొనుగోడు, బొద్దుగొండ , మట్టే వాడ , బొల్లెపల్లి గ్రామాలలో మొక్కజొన్న మరియు వరి పంటలు నేల కోరగాయని కొన్ని చోట్లలో మామిడికాయలు రాలి పడ్డాయి అని సుమారుగా 135 ఎకరాలలో నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేయడం జరిగింది. రైతులు ఎవరు అయిన 33 శాతం కు అధికంగా నష్టం జరిగితేనే వారి పంట పొలాలు సర్వే చేయడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ ఉద్యానవన శాఖ అధికారి శాంతి ప్రియ అలేఖ్య రెడ్డి, వినయ్ సుస్మిత, మధు, మనోజ్ లు పాల్గొన్నారుద

## బీసీఎఫ్ మహాజన మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలుగా ఈరపాగ కవిత నియామకం



**న్యూస్ ఇండియా శ్రీరంగాపూర్:** శ్రీ రంగాపూర్ మండలంలోని జానంపేట గ్రామం లో శ్రీ రంగాపూర్ మండలం బీసీఎఫ్ మహాజన మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా ఈరపాగా కవితను బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ నియమించడం జరిగింది. నూతన అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ శ్రీ రంగాపూర్ మండలంలో మహిళల సమస్యల పరిష్కారంకై కృషి చేస్తానని బీసీఎఫ్ మరియు ఎస్సీఎఫ్ లను గ్రామ గ్రామలలో శక్తివంచన లేకుండా కృషి చేస్తాననిఅన్నారు.బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమాని చెన్న రాములు మాట్లాడుతూ గత 78 సంవత్సరాల స్వతంత్ర కాలంలో బీసీ ఎస్సి ఎస్టీ మైనారిటీ అగ్రకుల పేదల మహిళలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారు.కాబట్టి మహిళల హక్కుల సాధన కోసం మహాజన మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తానని చెన్న రాములు ముదిరాజ్ అన్నారు ఈ కార్యక్రమంలో బీసీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ,వనపర్తి జిల్లా ఎస్సి పెడరేషన్ సోషల్ మీడియా కన్వినర్ జె ఆశన్న,శ్రీ రంగాపూర్ పట్టణ యూత్ కన్వినర్ వంశీ దేవ్, మరియు ఈరపాగ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# 11 మంది సభ్యులతో గ్రామ స్థాయి బాలల రక్షణ సంక్షేమ కమిటీ



**చోడవరం ( న్యూస్ ఇండియా ప్రతినిధి:**జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమా శాకవారి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన మహిళా కార్య దర్శి కన్వీనర్ గా గ్రామ స్థాయిలో 11 మంది సభ్యులుతో బాలల రక్షణ మరియు సంక్షేమ కమిటీని చోడవరం మండలం రాయపు రాజుపేట గ్రామ పంచాయితీలో కమిటీ ఎర్పాటు చేయటం జరిగింది. దీనిలో జిల్లా బాలల క్షేత్రస్థాయి కార్యకర్త యొక్క విధులు బాధ్యతలు వారికీ తెలియచేసారు.జిల్లా బాలల సంరక్షణ విధానం ద్వారా వచ్చే స్పాన్సర్ షిప్ పథకం గురించి మరియూ బాల్య వివాహల నీరోదక చట్టం, బాల కార్మికులు, బాలికుల పై వేధింపులు,దత్తత కోసం కూడా పూర్తి అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డేడా రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్,సెక్రటరీ మోహన్ రావు గారు,వీఆర్వో గారు,ఎఎన్ఎం, స్కూల్ టీచర్, అంగన్వాడీ టీచర్, మహిళా పోలీస్,గ్రామ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నేడు శ్రీ బంగారుమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం.

- అన్ని ఏర్పాట్లు పూర్తి .
- సర్పంచ్ గొర్లి గోపి అమ్ములు.



**పరవాడ ( న్యూస్ ఇండియా ప్రతినిధి:** మండలం, గొర్లి వానిపాలెం ప్రజల ఆరాధ్య దేవత శ్రీ బంగారు మాంబ పండుగ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సర్పంచ్ గొర్లి గోపి అమ్ములు బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా గ్రామ పురవీధులను రంగురంగుల విద్యుత్ తీపాలతో అందంగా అలంకరించారు. అమ్మవారి ఆలయాన్ని వివిధ రకాల పూల దండలతో అందంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పండుగ మహోత్సవ సందర్భంగా వివిధ సాంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. చుట్టు గ్రామాల ప్రజలు అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ఫార్మా తుక్కు దుకాణంలో ఘటన.

- రసాయన డ్రమ్ములను శుభ్రపరుస్తూ విష వాయువు పీల్చి యువకుడు మృతి.
- కఠిన చర్యలు తీసుకోవాలంటూ గనిశెట్టి డిమాండ్.




**పరవాడ న్యూస్ ఇండియాఏప్రిల్ 9:** మండలం పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్లో తుక్కు దుకాణంలో ఫార్మా పరిశ్రమలకు చెందిన వ్యర్థ రసాయనిక డ్రమ్ములను క్లీన్ చేస్తున్న సందర్భంలో తీవ్ర అస్వస్థతకు గురై బుచ్చయ్యపేట మండలం నీలకంఠాపురం గ్రామానికి చెందిన పడాల అరున్నాద్ (24 )బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు.దీనిపై సమగ్ర విచారణ చేసి ఫార్మా డ్రమ్ములను తుక్కు దుకాణానికి సరఫరా చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు సంఘటనా స్థలాన్ని బుధవారం గని శెట్టి పరిశీలించారు. యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘించి సరఫరా చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబానికి ఏ ఫార్మా యాజమాన్యం అయితే తుక్కు దుకాణానికి డ్రమ్ములు సరఫరా చేసిందో ఆ యాజమాన్యం నష్టపరిహారం చెల్లించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఇలాంటి వ్యవహారాలపై కఠినంగా వ్యవహరించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న తుక్కు దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతికి ఎమ్మిగనూరు లో ఘన నివాళి.



భూ పోరాట యోధుడు....సిపిఐ జిల్లా కార్యదర్శిబి గిడ్డయ్య.

**న్యూస్ ఇండియా, ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 09,**భూ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31 వ వర్ధంతి కార్యక్రమంను ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు ముఖ్య అతిథులు గా సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పాల్గొని బుధవారం ఘనంగా నిర్వహించారు. పూలమాలేసి నివాళులర్పించారు.ముందుగా అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శిగా 28 సంవత్సరాల పాటు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ఉత్తమ కమ్యూనిస్టుగా సేవలందించారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో ముఖ్య పాత్ర పోషించి, నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతుల, కార్మికుల హక్కుల కోసం ఉద్యమించారని అన్నారు. చంద్ర రాజేశ్వరరావు అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడుగా కూడా పనిచేసే రైతుల తరఫున ఎన్నో పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు. 1974లో సోవియాట్ యూనియన్ అతనికి ఆర్డర్ ఆఫ్ లెనిన్ అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రధానం చేసిందని ఇది అతని కమ్యూనిస్టు ఉద్యమం ఇది అతని కమ్యూనిస్టు ఉద్యమం సేవలకు గుర్తింపుగా లభించిందని అన్నారు అంతర్జాతీయ కమ్యూనిస్టు గొప్పతనంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లారని అన్నారు దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై దాడులు జరుగుతే వెంటనే స్పందించి స్వయంగా వెళ్లే వాళ్ళని అన్నారు. తన జీవితాన్ని పార్టీ శ్రేయస్సు కోసం ధారబోశారని, తన యావద్ 400 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని కొనియాడారు. తను మరణిస్తే బట్టలు పేదవారికి పుస్తకాలు పార్టీ గ్రంధాలయాలకు అప్పజెప్పాలని వీలునామలో పేర్కొన్నారని అన్నారు. చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకై ముందుకు సాగుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఐ నగర కార్యదర్శి కోట మాలాద్రి మాట్లాడుతూ అంతర్జాతీయ కమ్యూనిస్టు గొప్పదనంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు నడిపారని, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉద్యమించి భూ పోరాటాల ద్వారా పేద ప్రజలకు ఇంటి స్థలాలు పంచిపెట్టారని అందుకే అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు గారి ఆశయ సాధన కోసం నగరంలో ఉన్న పార్టీ కార్యకర్తలంతా ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న, పంపన్న గౌడ్, భాస్కర్ యాదవ్, దాదావలి, కెసి జబ్బార్, కాజా, వీరేష్, తిమ్మ గురుడు, విజయేంద్ర, రాజీవ్, ఇస్మాయిల్, అబ్దుల్, రఫీక్,మన్సూర్, నాగేంద్ర,ఆంజనేయులు, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# జుటిక దానమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.15,000/- ఆర్థిక సహాయం చేసిన ఇంచార్జి దద్దాల,గాయం బలరాంరెడ్డీ

**న్యూస్ ఇండియా హనుమంతునిపాడు ఏప్రిల్09:**హనుమంతునిపాడు మండలం అదే పంచాయతీ కి చెందిన జుటిక దానమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు.ఈ విషయం తెలుసుకొని మండల నాయకులతో కలిసి ఆమె కుటుంబాన్ని పరామర్శించి రూ. 15000/- ఆర్థిక సహాయం చేసిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ సందర్భంగా ఆమె మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపి మీకు అండగా ఉంటాము అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు గాయం బలరామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సర్పంచ్ కత్తి రాజారావు,పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,బూతు కమిటీ విభాగం అధ్యక్షులు కస్తాల బాలాజీ, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీనివాస్ యాదవ్, ఇట్టెం కృష్ణ,శ్యామల సాంబిరెడ్డి,ఎరువా వెంకటరెడ్డి,వెంకట కాశయ్య,మోర సాంబ, ఆంజనేయులు,చెన్నారెడ్డి,మల్లికార్జున,కంది నారాయణ రెడ్డి,మాజీ కో-ఆప్షన్ షేక్ మౌలాలి, యక్కంటి శ్రీరాములు రెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,కొదమల కొండయ్య,ఈర్ల శ్రీను,కంటూ కేశవ,జుటిక మోజెస్,జుటిక భాస్కర్,జుటిక సాల్మన్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# 14వ తేదిన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతోత్సవం

జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ( న్యూస్ ఇండియా ప్రతినిధి:** డాక్టర్. బి.అర్. అంబేద్కర్ గారి జన్మదిన మహోత్సవము పురస్కరించుకొని ఏప్రిల్ 14వ తేది సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతోత్సవం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 14వ తేది సోమవారం ఉదయం 09.00 గం. లకు అనకాపల్లి 4 రోడ్లు కూడలి, నెహ్రూ చౌక్ యందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాంకరణ చేయడం జరుగుతుందని, అనంతరం జిల్లా కలెక్టరు అధ్యక్షతన ఉదయం 10.00 గంటలకు స్థానిక గుండాల జంక్షన్, ఎస్.ఆర్. శంకరన్ మీటింగ్ కాంప్లెక్స్ నందు జయంతోత్సవం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు మరియు ఎస్.సి.సంఘాల వారిని ఆహ్వానించడం జరిగిందన్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘనాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# ఉద్యోగ మేళా వార్షిక క్యాలండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ .



**అనకాపల్లి ( న్యూస్ ఇండియా ప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 2025-26 సంవత్సరంనకు సంబంధించిన ఉద్యోగ మేళా వార్షిక క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ బుధవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెల 25 ,26 తేదీల్లో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ఆదేశాలు అనుకూలంగా 2025-26 సంవత్సరంనకు సంబంధించి వార్షిక క్యాలెండర్ ను విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా క్రమం తప్పకుండా జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గల లో నెలలో రెండు ఉద్యోగ మేళాలను, ప్రజాప్రతినిధులు మరియు అధికారులను సమన్వయం చేసుకొని విజయవంతంగా జరిపించవలసిందిగా జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి గోవిందరావు ను ఆదేశించారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు .

# మన్మధుడు భామకు ఏమైంది..?



సాక్షి మాలిక్ యొక్క తాజా లుక్ కనిష్టంగా ఉన్నప్పటికీ విస్మరించడం అసాధ్యం



కింగ్ నాగార్జునతో 23 ఏళ్ల క్రితం మన్మధుడు సినిమాలో నటించిన భమ అన్షు. ఆ సినిమా సూపర్ హిట్ తర్వాత ప్రభాస్ తో ఒక సినిమా చేయగా అది పెద్దగా వర్క్ అవుట్ కాకపోవడంతో ఎలా వచ్చిందో అలా వెళ్లింది. ఐతే మళ్లీ రెండు దశాబ్దాల తర్వాత ఇంకా చెప్పాలంటే 23 ఏళ్ల తర్వాత మళ్లీ తెర మీద కనిపించింది. ఈమధ్యనే రిలీజైన సందీప్ కిషన్ మజాకా సినిమాలో అన్షు నటించింది. నక్కిన త్రినాథ రావు డైరెక్షన్ లో తెరకెక్కిన మజాకా సినిమాలో సందీప్ కిషన్, రీతు వర్మ జంటగా నటించారు. ఐతే ఆ సినిమాలో రావు రమేష్ ప్రేయసిగా అన్షు నటించింది. సినిమా ఆశించిన స్థాయిలో ఫలితాన్ని అందుకోలేదు కానీ అన్షు ఇన్నేళ్ల తర్వాత నటించడం సర్ ప్రైజింగ్ గా అనిపించింది. ఇదిలాఉంటే లేటెస్ట్ గా అన్షు తన సోషల్ మీడియాలో షాకింగ్ న్యూస్ చెప్పింది. నెల రోజుల క్రితం తనకు గాయమైందని తలకు కుట్లు కూడా పడ్డాయని చెప్పుకొచ్చింది. ఫిబ్రవరి 26 సందీప్ కిషన్ మజాకా సినిమా రిలీజైంది. ఆ సినిమా రిలీజ్ తర్వాత ఈ గాయమై ఉండొచ్చు. మజాకా ప్రమోషన్స్ కోసం మొన్నటిదాకా ఇండియాలోనే ఉన్న అన్షు ప్రమాదం ఎక్కడ జరిగిందో తెలియదు కానీ సోషల్ మీడియాలో ఆమె చెప్పిన విషయం విని తెలుగు ఆడియన్స్ షాక్ అయ్యారు.గాయపడిన ఆమెను తన ఫ్యామిలీ అండ్ ఫ్రెండ్స్ వల్ల కోలుకున్నానని చెప్పింది. మజాకా సక్సెస్ అయ్యుంటే పరిస్థితి ఎలా ఉండేదో కానీ మన్మథుడు తర్వాత సినిమాలు వదిలి యూఎస్ వెళ్లిన అన్షు మళ్లీ మజాకా తర్వాత తన వల్ల కాదనుకుందో ఏమో కానీ ఆమె యూఎస్ కి వెళ్లింది. చేశారని చెప్పింది అన్షు. ఐతే మన్మథుడు లో అన్షు ఎలా ఉందో ఈమధ్య రిలీజైన మజాకాలో కూడా అంతే అందంగా కనిపించింది. అందాల భామ నుదుట కుట్లు పడటం ఏంటంటూ ఆమె త్వరగా కోలుకోవాలని తెలుగు ఆడియన్స్ కోరుతున్నారు. ఐతే అన్షు గాయానికి కారణం ఏంటి ఆమె ఎలా ఆ విధంగా గాయాల పాలయ్యారు అన్న విషయాన్ని వెల్లడించలేదు. ఐతే తెలుగులో ఆమె చేసిన చాలా తక్కువ సినిమాలే అయినా తెలుగు ఆడియన్స్ మాత్రం ఆమెను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటున్నారు. ఐతే మజాకాతో రీ ఎంట్రీ ఇచ్చిన అన్షు ఆ సినిమా ఫలితం ఇంప్రెస్ చేయకపోయినా మళ్లీ మళ్లీ ఆమె సినిమాల్లో నటించాలని కోరుతున్నారు.





కృతి శెట్టి రెడ్ డ్రెస్‌లో సొగసైనదిగా కనిపిస్తోంది

# బన్నీకి సన్ పిక్చర్స్ వాటా కూడా ఇస్తుందా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. బడ్జెట్ ఎంత అన్నది ఇంకా క్లారిటీ రాలేదు గానీ వందల కోట్ల ప్రాజెక్ట్ అని తెలుస్తోంది. అయితే ఈసినిమాలో భాగస్వామ్యం కావాలని అల్లు అరవింద్ కొన్ని ప్రయత్నాలు చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. గీతా ఆర్ట్స్ ని సినిమాలో భాగం చేయాలని, సమ ర్భణగా వేయాలని ప్లాన్ చేసినట్లు వార్తలొచ్చాయి. కానీ అందుకు సన్ పిక్చర్స్ అంగీకరించలేదని తెలిసింది. ఇలా భాగస్వామ్యం కుదరకపోవడంతో బన్నీ ఆ సినిమా చేయడం లేదని కూడా మీడియాలో ప్రచారం జరిగింది. ప్రాజెక్ట్ రద్దవుతుందని...అందుకు కారణం ఒప్పందం కుదరకపోవడంతోనేనని కోలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. అటుపై కొన్ని రోజులకు బన్నీకి భారీ పారితోషికం ఆఫర్ చేసి అన్ని సమస్యలను పరిష్కరించుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. తాజాగా ఈ సినిమాకి బన్నీ 170 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటున్నట్లు వార్తలొస్తున్నాయి. అలాగే సినిమాలో 15 శాతం వాటా వచ్చేలా సన్ పిక్చర్స్ తో ఒప్పందం చేసుకున్నట్లు వినిపిస్తుంది. మరి ఇందులో నిజమెంతో తెలియాలి. బన్నీ కి పాన్ ఇండియాలో మంచి మార్కెట్ ఉంది. బన్నీ బ్రాండ్ తోనే సినిమా మార్కెట్ అయిపోతుంది. పుష్ప ప్రాంచైజీ 2000 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. అందులో రెండవ భాగమే 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. నార్త్ మార్కెట్ లో వందల కోట్లు రాబట్టింది. మొదటి భాగం కూడా నార్త్ రీజియన్ లోనే భారీ వసూళ్లను రాబట్టింది. ఈసారి తమిళ్ డైరెక్టర్-ప్రొడక్షన్ హౌస్ కావడంతో తమిళ్ మార్కెట్ పై కూడా గట్టిగానే గురి పెట్టే అవకాశం ఉంది. ఈనెలాఖరుకల్లా ప్రాజెక్ట్ గురించి అధికారికంగా విషయాలు తెలిసే అవకాశం ఉంది.